# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక




**అమరావతికి చట్టబద్ధత... 3**

పార్లమెంట్‌లో బిల్లుకు కేంద్రం సన్నాహాలు


లో..




అమలాపురం | సంపుటి : 10 సంచిక : 262 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | గురువారం 22 జనవరి 2026 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 262 22-01-2026 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## ప్రకృతి సాగు చేద్దాం...

# భూమిని బాగు చేద్దాం



- సేంద్రీయ సాగుతో ప్రజారోగ్యం-పర్యావరణానికి మేలు
- ప్రపంచానికి నమూనాగా ఏపీలో ప్రకృతి వ్యవసాయం చేపడుతున్నాం
- గ్లోబల్ మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా ప్రకృతి సేద్యంతో ఉత్పత్తులు
- ప్రకృతి వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి సాధ్యమే
- ప్రకృతి సేద్యం-ప్రత్యామ్నాయ ఆహార పంటల ఉత్పత్తిపై ప్రపంచ ఆర్థిక సదస్సులో రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం చంద్రబాబు

**దావోస్, అమరావతి జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రకృతి సాగు చేయాలని... భూమిని బాగు చేసేలా వ్యవసాయం, ఆహార ఉత్పత్తులను పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ప్రకృతి సేద్యం, ప్రత్యామ్నాయ ఆహార పంటల ఉత్పత్తులపై హైలెవల్ మీటింగ్... అలాగే రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... ఏపీలో ప్రకృతి సేద్యానికి తీసుకుంటోన్న చర్యలను వివరించారు. అలాగే గ్లోబల్ మార్కెట్లో నేచురల్ ఫుడ్ ప్రొడక్ట్స్ కు ఉన్న డిమాండుకు తగ్గట్టు రాష్ట్రం ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రకృతి ఆధారిత వ్యవసాయం చేసేందుకు పూర్తి స్థాయి సన్నద్ధంగా ఉంది. ప్రకృతి సేద్యం అనేది కేవలం ఒక వ్యవసాయ పద్ధతి మాత్రమే కాదు, వాతావరణ మార్పులను ఎదుర్కొనే ఒక శక్తివంతమైన ఆయుధం. రాష్ట్రంలో ఇప్పటికే 18


- తరువాయి 2లో..







## ఏపీ కేంద్రంగా ఉద్యాన, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతి

- పారిశ్రామిక పార్కుల రంగంలోనూ విస్తృత అవకాశాలు
- యూఏఈ మంత్రితో పెట్టుబడులపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చ

**దావోస్, అమరావతి జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏపీ నుంచి ఉద్యాన, ఆక్వా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటును పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యూఏఈకి ప్రతిపాదించారు. దావోస్ లో ఆ దేశ విదేశీ వాణిజ్య మంత్రి థాని బిన్ అహ్మద్ తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఏపీలో దుబాయ్ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు ప్రతిపాదనపై ఇరువురు నేతలు చర్చించారు. యూఏఈ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీలో విస్తృతంగా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని సీఎం వివరించారు. అగ్రిటెక్ , ఫుడ్ టెక్, ఆక్వా టెక్ తో పాటు ఫుడ్ పార్కుల అభివృద్ధి, ఆహార భద్రతా చర్యల గురించి


- తరువాయి 2లో..




## భూముల మార్కెట్ విలువ పెంపు..

### ఫిబ్రవరి 1 నుంచి అమలు

- రెండోసారి భూముల మార్కెట్ విలువను పెంచిన కూటమి ప్రభుత్వం
- సవరించిన మార్కెట్ విలువలు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి
- రూ. 13,150 కోట్లకు పైగా ఆదాయం రావచ్చని అంచనా





**అమరావతి జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్?లో భూముల మార్కెట్ విలువలను రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పెంచింది. సవరించిన భూముల మార్కెట్ విలువలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నట్లు రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ మెమో జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది రెండోసారి భూముల మార్కెట్ విలువల పెంపు కావడం గమనార్హం. గత ఏడాది కొత్త జిల్లాలు, వాణిజ్య ప్రాంతాలు, అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో భూముల మార్కెట్ విలువను ప్రభుత్వం 15 శాతం కంటే ఎక్కువగా పెంచిన విషయం తెలిసిందే. భూముల మార్కెట్ విలువలు పెరగడం


- తరువాయి 2లో..


## కోనసీమకు 216 జాతీయ రహదారి

- రూ.630 కోట్లు మంజూరు
- 56 హెక్టార్లు భూసేకరణ
- 31.6 కిలోమీటర్లు 22 గ్రామల మీదుగా హైవే
- కొత్తపేట,రావులపాలెంతో సంబంధం లేకుండా



**కోనసీమ జిల్లా బ్యూరో జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రావులపాలెం నుంచి అమలాపురం వెళ్లాలంటే దూరం తక్కువ అయినప్పటికీ ప్రయాణం ముందుకు సాగదు. ఇరుకైన రోడ్లు, ప్రమాదకరమైన అనేక మలుపులు,కాలువ వంతెనలు. అస్సలు కోనసీమ ప్రాంతానికే ఇప్పటివరకు జాతీయ రహదారి లేదు. తూర్పు వైపు నుండి కత్తిపూడి-పామర్రు 216 జాతీయ రహదారి వెళ్తుంటే పశ్చిమ వైపున



- తరువాయి 2లో..


## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు...

# నో పే!..

- స్పీకర్ల మహాసభలో అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు
- 'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాలన్న అయ్యన్న
- సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని వ్యాఖ్య

**అమరావతి జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



వైసీపీ ఎమ్మెల్యేలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి హాజరు కాని ఎమ్మెల్యేలకు 'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీకి రాకుండా జీతాలు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్?లో నిర్వహించిన స్పీకర్ల మహాసభలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ


- తరువాయి 2లో..


# మీకు నేనున్నా..

- కార్యకర్త ఇంటికి వెళ్లి.. నేనున్నానంటూ భరోసా ఇచ్చి..
- కష్టంలో తోడుంటామంటూ ధైర్యం నింపిన పవన్
- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు శ్రీ చందు వీర వెంకట వసంత రాయలు కుటుంబానికి పరామర్శ
- వేదనలోనూ సామాజిక బాధ్యతతో అవయవ దానం చేసి వసంత రాయలు కుటుంబం ఆదర్శంగా నిలిచింది
- రూ. 5 లక్షల బీమా చెక్కు అందజేత
- అవయవ దానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులకు అభినందనలు





**పెడన, జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తాం. కష్టంలో వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. బుధవారం పెడన నియోజకవర్గం, కృత్తివెన్ను మండల పరిధిలోని పెదచందాల గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు శ్రీ చందు వీర వెంకట వసంతరాయలు కుటుంబాన్ని పరామర్శించారు. గత ఏడాది జులైలో దిగమర్రు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీ వసంతరాయలుకి బ్రెయిన్ డెడ్ కాగా, అతని కుటుంబ సభ్యులు అవయవ


- తరువాయి 2లో..


# ఏడాదిన్నర తరువాత పాదయాత్ర

- కూటమి పాలనలో ఎవరికీ మేలు జరగలేదు
- వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి



**అమరావతి జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కూటమి పాలనలో రాష్ట్రంలో ఎవరికీ మేలు జరగలేదని వ్యవస్థలు అన్నీ నిర్వీర్యం అయ్యాయని వైసిపి అధినేత జగన్?మోహన్?రెడ్డి అన్నారు. ప్రభుత్వానికి ఇంకా మూడేళ్లు ఉందని, ఏడాదిన్నర తరువాత తాను పాదయాత్ర మొదలుపెట్టి ఏడాదిన్నరపాటు జనంలోనే ఉంటానని అన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. అలాగే పల్నాడు జిల్లా పిన్నెల్లిలో ఇటీవల హత్యకు గురైన సాల్మన్? కుటుంబ సభ్యులతోనూ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలూ నిర్వీర్యం అయ్యాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు తోడుగా నిలబడతామని అన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోందని, ప్రతి ఇంట్లో ఇప్పుడు అదే చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ఇప్పటి నుండి ప్రతివారం ఒక నియోజకవర్గ నాయకులతో సమావేశం అవుతానని పేర్కొన్నారు. నాడు నేడు పూర్తిగా రివర్స్? అయిందని వివరించారు. దాదాపు తొమ్మిది లక్షలమంది పిల్లలు గవర్నమెంటు స్కూళ్ల నుండి


- తరువాయి 2లో..

# ఫిబ్రవరిలో ఆర్సెల్లార్ స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన

**ప్లాంట్ అనుమతులపై కేంద్రంతో సంప్రందించండి**

**అనకాపల్లిలో మిట్టల్ స్టీల్?ప్లాంట్ ఏర్పాటుపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష**

**దావోస్‌లో ఆర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్?తో ముఖ్యమంత్రి భేటీ**



దావోస్, అమరావతి జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వచ్చేనెల 15వ తేదీ తర్వాత అనకాపల్లి జిల్లాలో ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్?ప్లాంట్?కు శంకుస్థాపన చేయనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు మూడో రోజైన బుధవారం వివిధ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహించారు. దీంట్లో భాగంగా వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రాంగణంలోని ఏపీ లాంజ్?లో ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్?తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ భేటీలో అనకాపల్లిలో ఏర్పాటు చేయబోయే స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై చర్చించారు. తొలిదశలో దాదాపు రూ.60 వేల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్లాంటుకు సంబంధించి రావాల్సిన అనుమతులపై సీఎం చంద్రబాబు మిట్టల్ సమక్షంలోనే అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఫిబ్రవరి నెలలో 15వ తేదీ తర్వాత ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ శంకుస్థాపన చేయబోతున్నాం. ఈలోగానే అనుమతులు, భూసేకరణ అంశాలు పూర్తి చేయాలి. సాధ్యమైనంత త్వరగా స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసుకుని ఉత్పత్తి ప్రారంభించాలి. ప్రభుత్వం నుంచి అనుమతులు, సహకారంలో ఎక్కడా జాప్యం ఉండకూడదు. అవసరమైతే ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి త్వరితగతిన అన్ని అనుమతుల సాధించాలి. ఈ బాధ్యతలను మంత్రులు లోకేష్, టీజీ భరత్ తీసుకోవాలి" అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్లాంట్ ఏర్పాటు విషయంలో మంత్రి నారా లోకేష్ నుంచి చక్కటి సహకారం అందుతోందని ఈ సందర్భంగా ఆర్సెల్లార్ మిట్టల్ సంస్థ సీఈఓ ఆదిత్య మిట్టల్ ప్రస్తావించారు. అనుమతులు సహా... ప్లాంట్ ఏర్పాటుపై మంత్రి లోకేష్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని సీఎం చంద్రబాబుతో ఆదిత్య మిట్టల్ అన్నారు. ఇదే సందర్భంలో రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటుపై లక్ష్మీ మిట్టల్?కు సీఎం చంద్రబాబు వివరించారు. ఈ భేటీలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పర్యాటకానికి ఏపీ అన్ లాక్

- హోటల్ రంగంలో అపార అవకాశాలు
- పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా
- దావోస్‌లో తమారా లీజర్ సీఈఓతో సీఎం చంద్రబాబు
- విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్స్?లెన్స్ కేంద్రం ఏర్పాటుకు కాలిబో ఏఐ సంస్థకు పిలుపు



దావోస్, అమరావతి జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటు కోసం ఏపీని అన్ లాక్ చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆతిథ్య రంగంలో అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలని సీఎం పారిశ్రామిక వేత్తలకు వివరించారు. దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సు మూడో రోజు తమారా లీజర్ సీఈఓ సృష్టి శిబులాల్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేకించి ఆతిథ్య రంగంలో పెట్టుబడి అవకాశాలపై ముఖ్యమంత్రితో తమారా సంస్థ ప్రతినిధులు చర్చలు జరిపారు. రాష్ట్రంలోని ప్రకృతి అందాలు, పర్యాటక ప్రాంతాల గురించి వివరించిన సీఎం హోటల్ రంగంలో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో పర్యాటకాన్ని ప్రోత్సహించేలా ఇప్పటికే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా ఇచ్చామని వివరించారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి నదీ తీరంలో అద్భుతమైన టూరిజం కేంద్రాలు అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని స్పష్టం చేశారు. కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి లాంటి పర్యాటక ప్రాంతాల్లో ప్రాజెక్టులు ప్రారంభించే అంశాలపైనా సీఎం తమారా లీజర్ ప్రతినిధులతో చర్చించారు. ప్రస్తుతం ప్రతీ పర్యాటక ప్రాంతానికీ రోడ్లు, ఎయిర్ పోర్టులు అందుబాటులో ఉన్నాయని ఇప్పుడు ఏపీ అన్ లాక్ అయ్యిందని స్పష్టం చేశారు. టూరిజం దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మార్చేస్తుందని... ఉపాధి కల్పిస్తుందని అన్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ ప్రతీ జిల్లాలలోనూ అద్భుతమైన పర్యాటక కేంద్రాలున్నాయని వివరించారు. హోటల్ రంగానికి ఏపీలో ప్రోత్సాహం ఇస్తున్నామని తెలిపారు. ఏపీలో ప్రాజెక్టులు పెట్టేందుకు ప్రతిపాదనలతో వస్తే సహకరిస్తామని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన తమారా ప్రతినిధులు గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం పార్కులు ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్నామని ముఖ్యమంత్రికి తెలిపారు. విశాఖ సహా వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టే ప్రాజెక్టులు చేపట్టేందుకు కూడా ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడించారు. కమ్యూనిటీ ఫస్ట్ అనే నినాదంతో గిరిజన యువతకు నైపుణ్యాలు కల్పించేందుకు కూడా సిద్ధమని సీఎంకు వివరించారు.

**సెంటర్ ఆఫ్ ఎక్స్?లెన్స్ ఏర్పాటుకు కాలిబో ఏఐ ఆసక్తి**

ప్రపంచ ఆర్థిక సదస్సులో కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రాజ్ వట్టికూటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అయ్యారు. ఆ సంస్థ సీఈఓ స్కాట్ శాండ్స్ఫుఫెర్ కూడా ముఖ్యమంత్రితో జరిగిన భేటీకి హాజరయ్యారు. వట్టికూటి ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమరావతిలోని ఓ ప్రైవేటు యూనివర్సిటీలోని యువతకు ఇప్పటికే ఏఐ అకాడెమీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ ప్రారంభించినట్టు కాలిబో సంస్థ తెలియచేసింది. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో యువతకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్?లో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ప్రతిపాదించారు. విశాఖ మధురవాడలోని ఐటీ సెజ్?లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు కాలిబో ఏఐ సంస్థను కోరారు. ఈ సమావేశంలో మంత్రులు టీజీ భరత్ హాజరయ్యారు.

# ఏపీ మద్యం కేసు.. ముగ్గురు నిందితులకు సుప్రీంలో ఎదురుదెబ్బ



**ఢిల్లీ,** ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డికి రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. దీని కోసం ట్రయల్‌కోర్టుకు వెళ్లాలని సీజేఐ ధర్మాసం సూచిస్తూ 4 వారాల గడువు ఇచ్చింది. నిందితులు ముగ్గురూ ఇప్పటికే డిఫాల్ట్ బెయిల్‌పై ఉన్నట్లు ప్రభుత్వ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో డిఫాల్ట్ బెయిల్‌ను రెగ్యులర్ బెయిల్‌గా మార్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. నిబంధనలు అనుసరించాల్సిందేనని స్పష్టం చేసింది.

# రసాయన వ్యర్థాల లోడ్ లారీ పంటకాలువలో బోల్తా

కాకినాడ జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తొండంగి మండలం ఏవీ నగర శివారులోని పంట కాలువలో ఓ ఫార్మా కంపెనీ నుంచి సేకరించిన రసాయన వ్యర్థాల లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా పడింది. దీంతో ప్రమాదకరమైన రసాయన వ్యర్థాలు కాలువలో కలిసిపోయాయి. ఇక్కడే పంపింగ్ స్కీం ఉండడంతో నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ కాలువ నీటి ప్రవాహం ఏవీ నగరం, కొమ్మనాపల్లి, రావికంపాడుతో పాటు పలు గ్రామాలకు విస్తరించి ఉండటంతో అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రజలెవరూ ఆ నీటిని తాగొద్దని హెచ్చరికలు జారీ చేశారు. కాలువ నీరు పక్కనున్న చిన్న చిన్న చెరువులలో సైతం అవి కలిసిపోయే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య పరిస్థితిని సమీక్షించారు. ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నారు.

# భూమిని బాగు చేద్దాం

లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ఎటువంటి ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ప్రకృతి సేద్యానికి సంబంధించి ప్రపంచానికే ఏపీని ఓ నమూనాగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్దం చేస్తున్నాం. ఎరువుల వినియోగం.. రసాయనాల వినియోగంతో చేసే వ్యవసాయంతో పోలిస్తే, ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. రైతులకు మొదటి సంవత్సరం నుంచే అధిక నికర ఆదాయం లభిస్తోంది... రైతులు బలోపేతం కావడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది."అని ముఖ్యమంత్రి వివరించారు.

**పర్యావరణానికి మేలు చేసేలా... గ్లోబల్ మార్కెట్టుకు తగ్గట్టుగా...**

"ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమిలో కార్బన్ నిల్వ సామర్థ్యం పెరుగుతుంది... అలాగే పర్యావరణానికి మేలు జరుగుతుంది. అలాగే నీటి వినియోగం తగ్గడంతో పాటు... బయోడైవర్సిటీ పెరిగేలా చూసుకోవచ్చు. అలాగే భూసారం తగ్గకుండా... భూమిని మరింత బలంగా... పోషకాలు ఉండేలా చేసుకోవచ్చు. ఫార్మర్ టు ఫార్మర్ అనే పద్ధతిలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి గ్రామానికి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇక ప్రకృతి సేద్యంలో అనుభవజ్ఞులైన రైతులు ఇతర రైతులకు శిక్షణ ఇచ్చేలా వ్యవస్థను రూపొందించాం. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్లలో ఉన్న డిమాండ్?ను అందిపుచ్చుకోవడానికి వీలుగా సరైన మార్కెటింగ్ వ్యవస్థను, సర్టిఫికేషన్ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేస్తోంది. టెక్నాలజీని ఉపయోగించి రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని, పర్యావరణాన్ని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం రైతులను సిద్ధం చేస్తోంది. అయితే ప్రకృతి సాగును ప్రోత్సహించేందుకు మెరుగైన పారిశ్రామిక పద్దతులు, ఆర్థిక ప్రోత్సాహకాలు అవసరం. వ్యాపార సంస్థలు తమ ఆర్థిక లాభాల పరంగానే కాకుండా... పర్యావరణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్టులో ఉన్న డిమాండ్ ను అంచనా వేసుకుంటూ... అంతర్జాతీయంగా రాష్ట్ర ఉత్పత్తులను ఎగుమతులు చేసేలా భారీ ప్రణాళికలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణాన్ని కాపాడడంతో పాటు... ఓ పెద్ద బిజినెస్ ఆపర్చునిటీగా నిరూపించే దిశగా ఏపీలోని రైతులను సిద్దం చేస్తున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## ఏపీ కేంద్రంగా ఉద్యాన, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతి

ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఆహార ఉత్పత్తులను వేగంగా రవాణా చేసేందుకు వీలుగా ఏపీలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు, రైలు నెట్వర్క్ విస్తృతంగా ఉందని యూఏఈ వాణిజ్య మంత్రికి వివరించారు. వీటితో పాటు జాతీయ పారిశ్రామిక కారిడార్లు కూడా రాష్ట్రంతో అనుసంధానమై ఉన్నాయని తెలిపారు. యూఏఈకి చెందిన డీపీ వరల్డ్, షరాఫ్ గ్రూప్, ట్రాన్స్ వరల్డ్ , ఏడీ పోర్ట్స్, యాడ్ నాక్ లాంటి కంపెనీలు ఏపీలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని సీఎం కోరారు. పునరుత్పాదక ఇంధన రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ఏపీ పనిచేస్తోందని..యూఏఈకి చెందిన టాక్వా, మజ్దార్ లాంటి కంపెనీలతో పాటు ఏడీఐఏ, ముబాద్లా, ఏడీక్యూ లాంటి ఫండింగ్ సంస్థల ద్వారా పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని స్పేస్, డ్రోన్ సిటీల్లో లోనూ యూఏఈ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా... దీనిపై యూఏఈ విదేశీ వాణిజ్య మంత్రి సానుకూలంగా స్పందించారు.

# భూముల మార్కెట్ విలువ పెంపు.. ఫిబ్రవరి 1 నుంచి అమలు

వల్ల ప్రభుత్వానికి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా పెరగనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ విభాగం ద్వారా రూ.13,150 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు ఇది కీలక ఆదాయ వనరుగా మారనుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగంపై ప్రత్యక్ష ప్రభావం చూపనుంది. ముఖ్యంగా పట్టణాలు, వాణిజ్య కేంద్రాలు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. దీంతో భూముల కొనుగోలు--విక్రయాల సమయంలో ఎక్కువ స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సి ఉంటుంది. అయితే, దీర్ఘకాలంలో భూముల ధరలు పెరగడం వల్ల ఆస్తుల విలువ మరింత పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంలో ఈ నిర్ణయం కీలకంగా నిలుస్తుందని వారు పేర్కొంటున్నారు.

**రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభావం**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.13,150 కోట్లకు పైగా ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభావం చూపనుంది.సాధారణంగా ప్రభుత్వాలు చట్టప్రకారం ఎప్పటికప్పుడు భూముల మార్కెట్? విలువలు పెంచుతూ ఉంటాయి. నగరాలు, పట్టణాల విస్తరణ, అభివృద్ధి ప్రాజెక్టుల వల్ల భూములకు డిమాండ్? పెరుగుతుంది. అలాగే బహిరంగ మార్కెట్?లో ఉన్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ధరలను కొంతమేర మెరుగుపరచాలన్న ఉద్దేశంతో భూముల విలువలను ప్రభుత్వాలు పెంచుతాయి. దీనివల్ల రిజిస్ట్రేషన్? చార్జీలు, స్టాంపు డ్యూటీల రూపంలో ఆదాయం పెరుగుతుంది.

# కోనసీమకు 216 జాతీయ రహదారి

రాజమండ్రి-ఏలూరు 216ఎ నేషనల్ హైవే వెళ్తుంది. మధ్యలో మాత్రం ఈ రెండింటికి అనుసంధానం లేదు.ఇప్పుడు ఈ రెండు రోడ్లను కలుపుతూ 216ఇ పేరుతో జాతీయ రహదారి వస్తుంది. ఇందుకు రూ. 630 కోట్లు కేంద్ర ఉపరితల మంత్రిత్వ శాఖ మంజూరు చేసింది. భూసేకరణకు సంబంధించి ఈనెల 8న నోటిఫికేషన్ కూడా జారీ చేశారు.ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 28 నాటికి చెప్పుకోవాల్సి ఉంది. 22 గ్రామాల పరిధిలో 727 మందికి చెందిన రైతులు, గృహ యజమానులు నుంచి 55.98 హెక్టార్ల భూమిని సేకరిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్డును కొంతమేర విస్తరిస్తుండగా మరికొంత గ్రీన్ ఫీల్డ్ హైవే (పొలాల మధ్య నుంచి కొత్త రోడ్డు) నిర్మాణం చేపడతారు. అన్నిటికంటే ప్రధానంగా ట్రాఫిక్ సమస్యతో ఊపిరి సలపకుండా ఉండే కొత్తపేట, రావులపాలెం రోడ్లుకు ఉపశయనం కలుగుతుందని చెప్పవచ్చు. ఎందుకంటే కొత్తపేట గ్రామంలో ప్రవేశించకుండా పలివెల వంతెన నుంచి నేరుగా వెదిరేశ్వరం మీదుగా జాతీయ రహదారిని కలుస్తుంది. ఈ రోడ్డు అమలాపురం ఈదరపల్లి వంతెన నుండి మెసలపల్లి, ముక్కామల, అవిడి,ఖండ్రిగ, పలివెల, వెదిరేశ్వరం మీదుగా హైవేను 31.6 కిలోమీటర్ల పొడవైన ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుంది. దీనివల్ల దూరం భారం కూడా తగ్గనుంది. ఆధునిక టెక్నాలజీతో ఈ నిర్మాణం చేపట్టనున్నందున తరుచూ గోతులు పడి రోడ్డు అద్వానంగా మారే అవకాశాలు అంతగా ఉండవు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రంగా ఉన్న అమలాపురం చేరుకోవడానికి అందరికీ ఎంతో సులభంగా ఉంటుంది. అంటే అమలాపురం నుంచి విజయవాడ వెళ్లాలన్నా రాజమహేంద్రవరం వెళ్లాలన్నా జాతీయరహదారి పైనే ప్రయాణం చేయవచ్చు. అందువల్ల రాకపోకలకు ఎంతో సులభతరం అవుతుంది. సకాలంలో రోడ్డు నిర్మాణం పూర్తయితే కూటమి ప్రభుత్వానికి ఎంతో ప్రయోజనకరంగా మారుతుంది.

# అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు... నో పే..!

వ్యాఖ్యలు చేశారు. ప్రజల పట్ల శాసన వ్యవస్థకు ఉన్న జవాబుదారీతనం అంశంపై అయ్యన్నపాత్రుడు కీలక ప్రసంగం చేశారు. ఎమ్మెల్యేలు ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులని, అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం వారి ప్రాథమిక బాధ్యత అని స్పీకర్ గుర్తు చేశారు. ప్రజలు నమ్మకంతో ఎన్నుకుని పంపిన ప్రతినిధులు సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని స్పష్టంగా చెప్పారు. శాసనసభ కార్యకలాపాల్లో పాల్గొన్నప్పుడే ప్రజల సమస్యలు చర్చకు వస్తాయని అన్నారు. ఈ అంశంపై లోక్?సభ స్పీకర్?తో పాటు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అయ్యన్నపాత్రుడు కోరారు. శాసనసభ వ్యవస్థను మరింత బాధ్యతాయుతంగా మార్చాలంటే ఇలాంటి సంస్కరణలు తప్పనిసరిగా అవసరమని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యేల హాజరు తప్పనిసరిగా ఉండేలా 'నో వర్క్.. నో పే' విధానం అమలైతే, శాసనసభ పనితీరు మెరుగుపడుతుందని, ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని స్పీకర్ పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# మీకు నేనున్నా..

దానానికి ముందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆ కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి భరోసా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు బుధవారం పెదచందాలలోని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. భార్య శ్రీమతి నాగ పుష్పావతి, కుమారుడు సీతారామరాజు, కుమార్తె జాహ్నవిలను ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ స్థితిగతులపై ఆరా తీశారు. వారు చెప్పిన సమస్యలు ఓపికగా విన్నారు. తండ్రి మరణానంతరం ఉద్యోగం వదిలి కుటుంబ బాధ్యతలు చూసుకుంటున్న సీతారామరాజుని అభినందించి, అతని వివరాలు తెలుసుకున్నారు. కుమార్తె జాహ్నవికి వినికిడి లోపం, మాటలు రావని తెలుసుకుని టీటీడీ శ్రవణం ప్రాజెక్టు ద్వారా సాయం చేయాలని అధికారులకు సూచించారు. సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ స్కీం కింద ఉపాధి కల్పించే ఏర్పాటు చేయాలన్నారు. మీ కష్టంలో మేము తోడుంటామంటూ భరోసా ఇచ్చారు. జనసేన క్రియాశీలక సభ్యులకు ఇచ్చే రూ. 5 లక్షల బీమా చెక్కుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మీడియాతో మాట్లాడుతూ...

**శ్రీ వసంత రాయలు కుటుంబం అవయవదానం కదిలించింది**

పశ్చిమ గోదావరి జిల్లా, దిగమర్రు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు శ్రీ వసంత రాయలు గారి మరణం బాధించింది. ఇంటి పెద్దను కోల్పోతున్నామన్న బాధలోనూ వారి కుటుంబ సభ్యులు అవయవ దానం చేయడం నన్ను కదిలించింది. ఇలాంటి సంఘటనలు అదురుగా జరుగుతాయి. దుఃఖాన్ని దిగమింగుకుని అవయవదానం చేసిన శ్రీ వసంతరాయలు కుటుంబానికి అభినందనలు తెలియజేస్తున్నాను. మరణంలోనూ మరో ఐదుగురికి ఊపిరి పోయడం గొప్ప విషయం. శ్రీ వసంత రాయలు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం. ఆయన కుమార్తెకు వినికిడి సమస్య ఉన్నట్టు తెలిసింది. టీటీడీ శ్రవణం పథకం కింద ఆ సమస్యను పరిష్కరిస్తాం. వారి కుటుంబ సభ్యులు రెండు సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారు. వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

**అడుగడుగునా జననీరాజనం**

శ్రీ వసంతరాయలు కుటుంబాన్ని పరామర్శించేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు వస్తున్న విషయం తెలుసుకున్న పెడన నియోజకవర్గ ప్రజలు ఆయనకు స్వాగతం పలికేందుకు రోడ్ల వెంబడి బారులు తీరారు. పూలు, పూలమాలలతో కార్యకర్తలు, హారతులతో ఆడపడుచులు గ్రామ గ్రామాన స్వాగతం పలికారు. మచిలీపట్నం శివారు, పెడన, తోటమూల, హుస్సేన్ పాలెం, కట్లపల్లి, సింగరాయపాలెం, బల్లిపర్రు, మడక, నందమూరు, మంజులూరు, బంటుమిల్లి, చిన పాండ్రాక, చెరుకుమల్లి, కృత్తివెన్ను, గాంధీనగర్, పెద చందాల గ్రామాల్లో ప్రజలంతా రోడ్డు వెంట బారులుతీరారు. పలువురు సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముందుకు సాగారు. కార్యక్రమంలో పెడన శాసన సభ్యులు శ్రీ కాగిత కృష్ణప్రసాద్ గారు, ప్రభుత్వ విప్ శ్రీ బొమ్మిడి నాయకర్ గారు, అవనిగడ్డ శాసన సభ్యులు శ్రీ మండలి బుద్దప్రసాద్ గారు, కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ డి.కె. బాలాజీ గారు, డీసీఎంఎస్ ఛైర్మన్ శ్రీ బండి రామకృష్ణ గారు, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, జనసేన ఎన్టీఆర్, కృష్ణా, జిల్లాల అధ్యక్షులు శ్రీ సామినేని ఉదయభాను, బండ్రెడ్డి రామకృష్ణ, నియోజకవర్గాల పీఓసీలు పాల్గొన్నారు.

# ఏడాదిన్నర తరువాత పాదయాత్ర

చదువు మానేశారని వివరించారు. వైసిపి హయాంలో 43 లక్షల మంది చదివితే ప్రస్తుతం 33 లక్షల మంది మాత్రమే చదువుతున్నారని వివరించారు. ఫీజు రీయింబర్స్?మెంట్? ఎనిమిది క్వార్టర్లు పెండింగ్? ఉందని పేర్కొన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఒక కుంభకోణమని వివరించారు. పూర్తయిన 10 కళాశాలలను ఈ ప్రభుత్వం అచ్చంగా ప్రైవేటీకరిస్తోందని పేర్కొన్నారు. ఎరువులు బ్లాక్?లో కొనాల్సి వస్తోందని, వ్యవసాయ రంగం నాశనం అయిందని అన్నారు. ఉచిత పంటలబీమా లేదని, సున్నావడ్డీరుణాలు అందడం లేదని పేర్కొన్నారు. ఇన్?పుట్? సబ్సిడీ, మద్దతు ధరలూ లేవని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, యువత, రైతులు, అక్కచెల్లెమ్మల కోసం గట్టిగా పోరాడుతామని, జనంలోకి వెళతామని తెలిపారు.

**సాల్మన్ కుటుంబానికి అండగా ఉంటాం**

పల్నాడు జిల్లా పిన్నెల్లిలో హత్యక గురైన మందా సాల్మన్? కుటుంబానికి అండగా ఉంటామని, న్యాయపోరాటం చేయడంతోపాటు మానవ హక్కుల కమిషన్?కు ఫిర్యాదు చేస్తామని మృతుడి కుటుంబ సభ్యులకు జగన్? హామీఇచ్చారు. నియోజకవర్గ ఇన్?ఛార్జి కాసు మహేష్?రెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు బుధవారం జగన్?ను కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. టిడిపి నేతలు చేస్తున్న అరాచకంతో ప్రజలు గ్రామంలో ఉండేందుకు భయపడిపోతున్నారని వివరించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత హత్యకు కారకులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

**రైతుల ఉసురు తీస్తున్నారు : నాగిరెడ్డి**

రాష్ట్రంలో వ్యవసాయాన్ని దెబ్బతీస్తూ రైతుల ఉసురు తీస్తున్నారని వైసిపి రైతు విభాగం నాయకులు ఎంవిఎస్?.నాగిరెడ్డి అన్నారు. మాజీ మంత్రి సాకే శైలజానాథ్? మాట్లాడుతూ నిరుద్యోగులు, యువతకు ఉపాధి లేకుండా చేశారని అన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

జనరల్ న్యూస్

https://epaper.teluguraastram.com

అమలాపురం
జనవరి 22
గురువారం 2026



# సంపాదకీయం

## సామ్రాజ్యవాద పెనుముప్పు

అమెరికా సామ్రాజ్యవాదం బుసలుకొడుతోంది. నిన్న వెనిజులాపై ఆకస్మిక దాడి చేసి, వందలాదిమందిని హత్య చేసి, అధ్యక్షుడు మదురోను, ఆయన భార్యను అర్ధరాత్రి వేళ సైనిక విమానంలో ఎత్తుకెళ్లడం, నేడు గ్రీన్?లాండ్స్?ను కబళించేందుకు సిద్ధం కావడం, ఇరాన్?, క్యూబా, మెక్సికో, కొలంబియా లాంటి దేశాలపై బెదిరింపులకు దిగడరొ ఇవన్నీ సామ్రాజ్యవాద వికృతరూపానికి ఆనవాళ్లు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్? దూకుడుతో పాటు అగ్రరాజ్య దురహంకారానికి ప్రతిరూపాలే.

ప్రస్తుతం గ్రీన్?లాండ్?పై యుద్ధ మేఘాలు ఆవరించాయి. ఆ ద్వీపంలోని కీలక సైనిక స్థావరం పిటుఫిక్? స్పేస్? బేస్?కు సైనిక విమానం పంపుతున్నట్టు ఇప్పటికే అమెరికా ప్రకటించింది. ప్రపంచంలోనే అతి పెద్దదైన ఈ దీవిలో అత్యంత అరుదైనవిగా ప్రకటించిన 34 ఖనిజాల్లో గ్రాఫైట్?, లిథియం వంటి 25 ఖనిజాలు అపారంగా ఇక్కడ ఉన్నాయి. విద్యుత్? వాహనాల తయారీలో చాలా కీలకమైన వీటిని, చమురు, సహజ వాయువును వెలికితీస్తే పర్యావరణానికి ముప్పేనన్న స్పృహతో అక్కడి ప్రభుత్వం 2019 నుంచి నిషేధం విధించింది. వీటన్నింటినీ చేజిక్కించుకునేందుకే రష్యా, చైనా బూచి చూపడం సహా ట్రంప్? వాచాలత. అభ్యంతరం చెప్పిన యూరోపియన్? యూనియన్? దేశాలపై వచ్చే నెల 1 నుంచి 10 శాతం సుంకాలు విధిస్తాననడం కయ్యానికి కాలుదువ్వడమే! గాజా పునర్నిర్మాణం కోసమంటూ తాను శాశ్వత అధ్యక్షుడిగా శాంతి మండలి ఏర్పాటు చేస్తాననడం, దానికి మనదేశం సహా 60 దేశాలను ఆహ్వానించడం మరో ప్రమాదకర పోకడ. తలా తోకా లేకుండాౌ ఐక్యరాజ్య సమితిని నిర్వీర్యం చేసేలా ఉన్న ఈ ఎత్తుగడ గాజా వాసులకు సహాయం అందకుండా చేసి తరిమేయడానికి, జాతి నిర్మూలనకు, ఆ ఆనవాళ్లు చెరిపేయడానికే.

మెరికా ఆంక్షలతో ఇరాన్?, రష్యా, వెనిజులా తదితర దేశాలు వివిధ కరెన్సీల్లో చమురు అమ్మకాలు జరపడంతో డాలర్? ఆధిపత్యానికి కొంతమేర గండిపడటం, వాణిజ్యలోటు అంతకంతకూ పెరిగిపోతుండటం, ప్రపంచంలోనే అతిపెద్ద రుణగ్రస్థ దేశంగా కొనసాగుతుండటం లాంటి సవాళ్లను అధిగమించడానికి అగ్రరాజ్యం విధ్వంసకర ఎత్తుగడలకు పూనుకోవడం గర్హనీయం. ఒకప్పుడు తన వలసలుగా ఉన్న దేశాల్లోని సంపదనంతా తరలించుకుపోయిన బ్రిటీష్? సామ్రాజ్యవాదుల తరహాలోనే ప్రపంచంపై పెత్తనం చేయాలనుకోవడం ఆందోళనకరం. దిగుమతులపై అధిక సుంకాలు విధించడం, చమురు, సహజవాయువు లాంటి ఇంధనాలను నిల్వవుంచుకునే పద్ధతికి భిన్నంగా అమ్మకాలు జరపడం, విలువైన వనరులున్న దేశాలను నయా వలసలుగా చేసుకుని, వాటిని కొల్లగొట్టడం, ఇజ్రాయిల్? ద్వారా మధ్యప్రాచ్యమంతటా మంటలు రాజేయడం, వెనిజులాకు తానే అధ్యక్షుడినని ట్రంప్? ప్రకటించుకోవడం, ఇరాన్?లో పాలకులను మార్చేస్తాననడం, క్యూబాకు అమెరికా విదేశాంగ మంత్రి అధ్యక్షుడు అవుతాడనడం ఇవన్నీ అందులో భాగమే. ఒకప్పుడు సామ్రాజ్యవాద దురహంకారాన్ని నిలువరించిన సోవియట్? యూనియన్?లా బలమైన సోషలిస్టు శిబిరం లేకపోవడంతో అమెరికా ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. లాటిన్? అమెరికాకో, ఇయుకో పరిమితమవుతుందనుకుని చేష్టలుడిగి కూర్చుంటే మూడో ప్రపంచ దేశాలకూ యుద్ధ మేఘాలు విస్తరించే ప్రమాదం పొంచివుంది. ఎన్ని మాటలన్నా, సరైన పత్రాల్లేవంటూ ప్రవాస భారతీయులను సంకెళ్లు వేసి, గొలుసులతో బంధించి అవమానకరంగా యుద్ధ విమానాల్లో తరలించినా, ఎడాపెడా సుంకాలు విధించి దేశానికి తీరని నష్టం కలిగిస్తున్నా, నిత్యం బెదిరింపులకు పాల్పడుతున్నా మన పాలకులు నోరుమెదపక పోవడం సిగ్గుచేటు. అమెరికా దురహంకార, ఆధిపత్య చర్యలను ఇకనైనా భారత్? ప్రతిఘటించాలి. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను, దేశాల స్వాతంత్ర్యాన్ని కాలరాస్తూౌ ప్రపంచాన్ని పెనువిపత్తు దిశగా తీసుకెళ్తున్న సామ్రాజ్యవాద దురహంకారాన్ని తుదముట్టించడం అత్యావశ్యకం. అందుకు భిన్నంగా వ్యవహరించిన దేశాలను, పాలకులను భవిష్యత్? తరాలు, చరిత్ర క్షమించవు.

# పసిడి పరుగు..

- ఆల్ టైమ్ రికార్డుకు బంగారం ధర!
- ఎంసీఎక్స్‌లో బంగారం ఫ్యూచర్స్ ధర సరికొత్త ఆల్ టైమ్ రికార్డ్
- 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,970కి చేరిక
- అమెరికా-యూరప్ వాణిజ్య యుద్ధ భయాలే ప్రధాన కారణం
- భారీగా పెరిగిన వెండి ధరలు.. కిలో రూ.3.32 లక్షలు దాటిన వైనం
- సురక్షిత పెట్టుబడిగా బంగారంలోకి మళ్లుతున్న ఇన్వెస్టర్లు



న్యూఢిల్లీ : దేశీయ మార్కెట్లో బంగారం ధర సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. బుధవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజ‌శ)లో పసిడి ఫ్యూచర్స్ ధర మునుపెన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి చేరింది. అమెరికా-యూరప్ మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతుందన్న భయాలు, డాలర్ బలహీనపడటంతో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో ఎంసీఎక్స్?లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ ధర ఏకంగా 4.25శాతం (సుమారు రూ. 4,100) పెరిగి 10 గ్రాములకు రూ.1,56,970 వద్ద సరికొత్త ఆల్ టైమ్ రికార్డును నమోదు చేసింది. బంగారం బాటలోనే వెండి కూడా పయనించింది. ఎంసీఎక్స్ మార్చి సిల్వర్ ఫ్యూచర్స్ ధర 2.71శాతం పెరిగి కిలోకు రూ. 3,32,451కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలోనూ ఇదే ధోరణి కనిపించింది. కామెక్స్?లో ఔన్స్ బంగారం ధర 4,849 డాలర్లకు చేరింది.

**పెరుగుదలకు కారణాలివే..**

ఫిబ్రవరి 1 నుంచి ఎనిమిది యూరోపియన్ దేశాలపై అమెరికా సుంకాలు విధించనుందని, జూన్?లో ఈ సుంకాలను 25 శాతానికి పెంచవచ్చని వచ్చిన నివేదికలు ఈ ర్యాలీకి ఆజ్యం పోశాయి. దీంతో ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు కుప్పకూలగా, ఇన్వెస్టర్లు బంగారం, వెండి వైపు మళ్లారని పృథ్వీఫిన్?మార్ట్ కమోడిటీ రీసెర్చ్ విశ్లేషకులు మనోజ్ కుమార్ జైన్ తెలిపారు. దీనికి తోడు రూపాయి బలహీనపడటం కూడా దేశీయంగా ధరల పెరుగుదలకు మద్దతునిస్తోంది. సోలార్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఏఐ వంటి రంగాల నుంచి వెండికి పారిశ్రామిక డిమాండ్ బలంగా ఉండటంతో దీర్ఘకాలంలో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న నెలల్లో ఎంసీఎక్స్?లో కిలో వెండి ధర రూ.3,50,000 స్థాయికి చేరవచ్చని భావిస్తున్నారు.

# అమరావతికి చట్టబద్ధత...

## పార్లమెంట్‌లో బిల్లుకు కేంద్రం సన్నాహాలు

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం
- హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు ముగియడంతో కీలక పరిణామం
- వివిధ మంత్రిత్వ శాఖల అభిప్రాయాలను సేకరిస్తున్న హోంశాఖ
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సవరణకు సన్నాహాలు


**అమరావతి జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించిన బిల్లును రాబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ చర్యతో రాజధానిపై ఉన్న అనిశ్చితికి తెరపడనుంది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగింది. 2024 జూన్ 2తో ఆ గడువు ముగియడంతో, ఏపీకి స్వతంత్ర రాజధానిని అధికారికంగా ప్రకటించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, అమరావతిని రాజధానిగా ఖరారు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి ఒక నివేదిక పంపింది. రాజధాని ఎంపిక ప్రక్రియ, చేపట్టిన నిర్మాణాల వివరాలతో కూడిన నోట్?ను సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన కేంద్ర హోంశాఖ, దీనిపై తదుపరి చర్యలు ప్రారంభించింది. రాజధాని ఎప్పటి నుంచి అమల్లోకి రావాలో స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా, 2024 జూన్ 2 నుంచే వర్తింపజేయాలని రాష్ట్రం విజ్ఞప్తి చేసింది. ఈ ప్రతిపాదనపై పట్టణాభివృద్ధి, న్యాయ, వ్యవసాయ శాఖలతో పాటు నీతి ఆయోగ్ అభిప్రాయాలను కూడా కేంద్ర హోంశాఖ సేకరిస్తోంది. అన్ని శాఖల నుంచి అభిప్రాయాలు అందిన తర్వాత ఈ ప్రతిపాదనను కేంద్ర క్యాబినెట్ ఆమోదానికి పంపనున్నారు. క్యాబినెట్ ఆమోదం లభించగానే, పార్లమెంట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ పునర్?వ్యవస్థీకరణ చట్టంలో సవరణ కోసం బిల్లును ప్రవేశపెడతారు. ఈ చట్టసవరణతో అమరావతికి రాజధానిగా శాశ్వత భద్రత, చట్టపరమైన గుర్తింపు లభిస్తుంది. తద్వారా భూములిచ్చిన రైతులకు, పెట్టుబడిదారులకు భరోసా కలుగుతుందని, రాజధాని నిర్మాణ పనులు వేగవంతమవుతాయని అధికారులు భావిస్తున్నారు.

# క్యాన్సర్ చికిత్సలో విప్లవం..

## హైదరాబాద్ శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ!

- క్యాన్సర్ చికిత్సలో హైదరాబాద్ శాస్త్రవేత్తల కీలక ముందడుగు
- బంగారు పూత పూసిన నానో కణాలతో నూతన చికిత్సా విధానం
- కాంతిని ఉపయోగించి క్యాన్సర్ కణాలను నేరుగా నాశనం చేసే టెక్నాలజీ
- ఈ విధానం ఫంగల్ ఇన్ఫెక్షన్లనూ నియంత్రిస్తుందని వెల్లడి



**హైదరాబాద్ జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**


క్యాన్సర్ చికిత్స రంగంలో హైదరాబాద్ శాస్త్రవేత్తలు సరికొత్త ఆవిష్కరణతో కీలక ముందడుగు వేశారు. చర్మ క్యాన్సర్? (మెలనోమా)ను దుష్ప్రభావాలు లేకుండా అత్యంత సమర్థవంతంగా నాశనం చేసే ఒక వినూత్న విధానాన్ని అభివృద్ధి చేశారు. ఐఐటీ–హైదరాబాద్ (IIT-H), సీఎస్?ఐఆర్–ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (CSIR-IICT) పరిశోధకులు సంయుక్తంగా ఈ ఘనత సాధించారు. ఈ నూతన విధానంలో బంగారు పూత పూసిన కాల్షియం పెరాక్సైడ్ నానో కణాలను (CPAu-NPs) ఉపయోగిస్తారు. వీటిని శరీరంలోకి ప్రవేశపెట్టినప్పుడు, అవి నేరుగా క్యాన్సర్ కణాలకు అతుక్కుంటాయి. ఆ తర్వాత ఫొటోథర్మల్ థెరపీ (PTT) ద్వారా ప్రత్యేక కాంతిని క్యాన్సర్ ఉన్న ప్రదేశంపై ప్రసరింపజేస్తారు. దీనివల్ల నానో కణాల్లోని బంగారం వేడెక్కి విపరీతమైన ఉష్ణాన్ని పుట్టిస్తుంది. అదే సమయంలో కాల్షియం పెరాక్సైడ్ నుంచి ఆక్సిజన్ విడుదలై క్యాన్సర్ కణాలను మరింతగా దెబ్బతీస్తుంది. ఈ పద్ధతిలో ఆరోగ్యకరమైన కణాలకు దాదాపు ఎలాంటి నష్టం జరగదని శాస్త్రవేత్తలు తెలిపారు. బాధాకరమైన కెమోథెరపీ, సంక్లిష్టమైన శస్త్రచికిత్సల అవసరం లేకుండానే క్యాన్సర్?ను నయం చేయడానికి ఇది దోహదపడుతుంది.

అంతేకాకుండా, క్యాన్సర్ రోగుల్లో రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల వచ్చే ఫంగల్ ఇన్ఫెక్షన్లను కూడా ఈ నానో కణాలు సమర్థవంతంగా ఎదుర్కొంటాయని తేలింది. ఐఐటీ హైదరాబాద్ బయోమెడికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన డాక్టర్ అరవింద్ కుమార్ రంగన్ నేతృత్వంలో ఈ పరిశోధన జరిగింది. ఎలుకలపై జరిపిన ప్రయోగాల్లో క్యాన్సర్ కణితుల పరిమాణం గణనీయంగా తగ్గిందని పరిశోధకులు గుర్తించారు. 'సియాసత్' డైలీ కథనం ప్రకారం, ఈ పరిశోధన వివరాలు ప్రఖ్యాత 'కమ్యూనికేషన్స్ కెమిస్ట్రీ' సైన్స్ జర్నల్?లో ప్రచురితమయ్యాయి.

# ముహూర్తాలొచ్చేశాయ్..

## మోగనున్న పెళ్లి బాజాలు

- మూడు నెలల తర్వాత తెలుగు రాష్ట్రాల్లో పెళ్లిళ్ల సందడి
- ఫిబ్రవరి 19 నుంచి మొదలు కానున్న శుభ ముహూర్తాలు
- ఫంక్షన్ హాళ్లు, క్యాటరింగ్ సర్వీసులకు భారీ డిమాండ్
- విపరీతంగా పెరిగిన వివాహ సంబంధిత ఖర్చులు
- ఆందోళనలో వధూవరుల కుటుంబ సభ్యులు



**అమరావతి జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

దాదాపు మూడు నెలల విరామం తర్వాత తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ పెళ్లిళ్ల సందడి మొదలైంది. శుక్ర మౌఢ్యమి కారణంగా నవంబర్ నుంచి నిలిచిపోయిన శుభకార్యాలకు ఫిబ్రవరి 17తో అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో వధూవరుల కుటుంబాలు పెళ్లి పనుల్లో నిమగ్నమయ్యాయి. కల్యాణ మండపాలు మళ్లీ కళకళలాడనున్నాయి. పంచాంగం ప్రకారం ఫిబ్రవరి 19, 20, 21, 24, 25, 26 తేదీల్లో బలమైన ముహూర్తాలు ఉన్నాయి. ముఖ్యంగా ఫిబ్రవరి 21న అత్యధిక వివాహాలు జరగనున్నట్లు తెలుస్తోంది. దీని తర్వాత మార్చి, ఏప్రిల్, మే, జూన్, జులై నెలల్లో కూడా శుభ ఘడియలు ఉండటంతో పురోహితులు, వెడ్డింగ్ ప్లానర్లు, క్యాటరర్ల డైరీలు పూర్తిగా నిండిపోయాయి. అయితే, ఈ పెరిగిన డిమాండ్ వివాహ ఖర్చులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఫంక్షన్ హాళు,, పురోహితులు, క్యాటరింగ్ సర్వీసుల రేట్లు ఆకాశాన్నంటడంతో వధూవరుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గతంలో రూ.25–60 వేల మధ్య ఉండే పురోహితుల సంభావన ఇప్పుడు రూ.40–80 వేలకు చేరిందని పలువురు వాపోతున్నారు. అదేవిధంగా, రూ.10 లక్షల అద్దె పలికే ఫంక్షన్ హాళ్లకు ఇప్పుడు రూ.13 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నారని చెబుతున్నారు. ఇదిలా ఉంటే, పెళ్లిళ్లలో కీలకమైన బంగారం ధరలు కూడా పెరగడం కుటుంబాలపై మరింత భారం మోపుతోంది. దీంతో శుభ ఘడియలు వచ్చినా, పెరిగిన ఖర్చులను చూసి చాలా కుటుంబాలు సతమతమవుతున్నాయి.

జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# కోడిపందేలు జూదాలు ఆడించి అశ్లీల నృత్యాలు చేసిన చరిత్రే నీది..!

## -ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ ఆరోపణలపై ఖండించిన రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్ట?ర్ సత్తిబాబు రాజు..



**అమలాపురం,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు లక్షలాది మంది వచ్చి పండుగ మూడు రోజుల పాటు ఆనందించార?ని, ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడంతోనే ఓర్వలేక ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్, అల్లవరం మండల టీడీపీ అధ్య?క్షుడు దెందుకూరి సత్తిబాబు రాజు విమర్శించారు. బుధవారం ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. సంక్రాంతి అనగానే ప్రతీ గ్రామంలోనూ కోడిపందాలు, జూదాలు సర్వసాధరం అయిన పరిస్థితి ఉంద?ని, దీనిని సాకుగా చూపించి ఎమ్మెల్యే ఆనందరావుపై లేనిపోని బుదర చల్లాలని చూడడం హాస్యాస్పదం అన్నారు. యానాంలో నిర్వ?హించిన బీచ్ ఫెస్టివల్ గతంలో ఎప్పుడూ లేనివిధంగా జరిగిందన్నారు. గతంలో వైసీసీ హాయంలో గోడి గ్రామంలోనే దేవాదాయ భూముల్లో కోడిపందాల బరులు, గుండాటలు నువ్వే స్వయంగా నిర్వహించి డబ్బులు దండుకున్నావని, పగటిపూట కోడిపందాలు, జూదాలు నిర్వహించిన నువ్వు అదే చోట రాత్రివేళ అమ్మాయిలతో అశ్లీల డాన్సులు వేసిన గత చరిత్ర మర్చిపోయుంటావని ఎద్దేవా చేశారు. నీ వీడియోలు సోషల్ మీడియాలో ఎంతగా వైరల్ అయ్యాయో గుర్తుకు తెచ్చుకో అన్నారు. గోడి గ్రామంలో నువ్వ నిర్వహించే కోడిపందాలు, జూదాల విషయంలో నీకు అడ్డు లేకుండా గ్రామస్తులపై తప్పడు కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడని చ?రిత్ర నీదని మండిపడ్డారు.

# ఉపాధ్యాయుడు అకాలమరణం.. విద్యా లోకానికి తీరని లోటు!

## -అనారోగ్యంతో గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు వీరన్న పడాల్ మృతి.



**చింతపల్లి, జనవరి 22 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**

చింతపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమన్నత బాలుర పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సాగిన వీరన్న పడాల్ అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున హఠాన్మరణం చెందారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయనకు మంగళవారం అర్ధరాత్రి అకస్మాత్తుగా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బుధవారం తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరన్న పడాల్ మృతి వార్త వెలువడగానే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన స్వగ్రామమైన బయలుకించంగిలో బుధవారం మధ్యాహ్నం అంత్యక్రియలు కుటుంబ సభ్యులు, బంధువులు, సహచర ఉపాధ్యాయులు, స్నేహితుల సమక్షంలో శోకసంద్ర వాతావరణంలో నిర్వహించారు. అంత్యక్రియలకు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు. సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగిన వీరన్న పడాల్ గిరిజన విద్యార్థుల అభ్యున్నతికే తన జీవితాన్ని అంకితం చేశారని సహచరులు గుర్తు చేసుకున్నారు. విద్యాబోధనతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాభావం పెంపొందించడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విద్యార్థులతో సన్నిహితంగా మెలుగుతూ, సహచర ఉపాధ్యాయులతో సమన్వయంతో పనిచేసే ఆదర్శ ఉపాధ్యాయుడిగా ఆయనకు మంచి పేరు ఉందన్నారు. వీరన్న పడాల్ అకాల మృతి ఉపాధ్యాయ లోకానికే కాకుండా స్థానిక సమాజానికి తీరని లోటని మండల విద్యాశాఖ అధికారి పనసల వీర వెంకట వరప్రసాద్, సహచర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వీరన్న పడాల్ మృతి నేపథ్యంలో స్వగ్రామం బయలుకించంగితో పాటు చింతపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమన్నత బాలుర పాఠశాల మొత్తం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

# ఈతకోట బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ.2.90 కోట్ల నిధులు మంజూరు

## - కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, జనవరి 21,( తెలుగు రాష్ట్రం)**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుందని, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం ఈతకోట వద్ద గోరింకల డ్రైన్ పై నాలుగు లైన్ల రహదారితో కూడిన బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ.2.90కోట్ల నిధులు మంజూరయినట్లు ఆయన బుధవారం తెలిపారు. నిధులు మంజూరు చేసిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే బండారు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తయ్యాక పనులు మొదలవుతాయని చెప్పారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారమవుతాయని, దేవరపల్లి వైపు భారీ వాహనాలు వెళ్లడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. ఈతకోట నుంచి వయా దేవరపల్లి మీదుగా కొత్తపేట రావడానికి వాహనదారులకు, ప్రజలకు అనువుగా ఉంటుందని తెలిపారు.

# ఒక తప్పు క్లిక్..బ్యాంకు ఖాతా ఖాళీ.

## -సైబర్ మోసాలపై ఉక్కుపాదం-ప్రభుత్వం ప్రత్యేక చర్యలు.-చింతపల్లి సిఐ వినోద్ బాబు.





**చింతపల్లి, జనవరి 22 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**

సైబర్ నేరాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టిన నేపథ్యంలో ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని చింతపల్లి సిఐ ఎం.వినోద్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం చింతపల్లి వారపు సంతలో ఎస్సై జి.వీరబాబు తో కలిసి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాల నియంత్రణకు ప్రభుత్వం 1930 జాతీయ హెల్ప్?లైన్, ఃఎఎవతీఃతీఅఎవ.ఙ్రశీజ.ఱఅ వంటి వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చిందని, ప్రజలు వాటిని సమర్థంగా వినియోగించుకోవాలని తెలిపారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్?, వాట్సాప్?, ఎస?ంఎస్?ల ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులు, ఓటీపీలు, క్యూఆర్ కోడ్?లకు స్పందించడమే ఎక్కువ మోసాలకు కారణమవుతోందని చెప్పారు. బ్యాంకు అధికారులు, పోలీసులమని చెప్పి వ్యక్తిగత వివరాలు అడిగే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని హెచ్చరించారు. ఏ ప్రభుత్వ శాఖ గానీ, బ్యాంకు గానీ ఫోన్ ద్వారా ఓటీపీలు, పిన్ నంబర్లు, ఏటీఎం వివరాలు అడగదని స్పష్టం చేశారు.తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని ఆశ చూపే ఆన్?లైన్ పెట్టుబడులు, లాటరీ బహుమతులు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, ఫేక్ యాప్?లు, ఫిషింగ్ లింకులే సైబర్ నేరగాళ్ల ప్రధాన ఆయుధాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అవగాహన లోపాన్ని ఆసరాగా చేసుకుని మోసగాళ్లు అమాయక ప్రజల బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారని పేర్కొన్నారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్?లైన్?కు ఫోన్ చేయాలని, అలాగే ఃఎఎవతీఃతీఅఎవ.ఙ్రశీజ.ఱఅ వెబ్?సైట్?లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థల ద్వారా బాధితులు త్వరగా ఫిర్యాదు చేస్తే నష్టపోయిన డబ్బును కొంతవరకైనా తిరిగి పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యాపారులు, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను పోలీసులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన సైబర్ భద్రతా చర్యలకు ప్రజల సహకారం తప్పనిసరని, తాము అప్రమత్తంగా ఉండడమే కాకుండా కుటుంబ సభ్యులు, పొరుగువారికి కూడా అవగాహన కల్పించాలని సిఐ వినోద్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారు సారథ్యంలో అభివృద్ధి పరుగులు

## - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి



**కొత్తపేట, జనవరి 21,( తెలుగు రాష్ట్రం)**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు 18 నెలలు కావస్తుండగా పరిపాలన ప్రజా రంజకంగా జరుగుతోందని అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, పేదలకు సంక్షేమం అందుతోందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో బండారు సత్యానందరావు ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అభివృద్ధిపై దృష్టి సారించారనిఈ 18 నెలల కాలంలోనే రూ.150 కోట్లకు పైగా కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రారంభించారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే నియోజకవర్గంల ఈ స్థాయిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే ఆయన ఏ విధంగా కృషి చేస్తున్నారో అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలోనే మేటిగా సంక్రాంతి సంబరాలను నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు అందుకున్నారన్నారు. 770 మందికి రూ.5.50 కోట్లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఘనత ఎమ్మెల్యే సత్యానందరావుకే దక్కుతుందన్నారు. శరవేగంగా వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అభివృద్ధి పనులు చేయడమే కాకుండా పలు దేవాలయాలకు నిధులు మంజూరు చేయడానికి కృషి చేశారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి వాడపల్లి దేవాలయానికి వెళ్లే ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి రూ.7 కోట్ల నిధులు సమకూర్చారని చెప్పారు. కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో లోటుపాట్లను సమీక్షించి తక్షణ వైద్య సదుపాయాలను కల్పించారని, ఆసుపత్రిలో డాక్టర్లు లేక ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయించి వైద్య సేవలు మెరుగుపరిచారన్నారు. ఆర్డీవో, డీఎస్పీ తదితర ప్రభుత్వ కార్యాలయాల శాశ్వత భవనాలు నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారని, లొల్ల లాకులు ఆధునికరణకు టూరిజంగా అభివృద్ధి చేసేందుకు అసెంబ్లీలో గళమెత్తగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో కార్యరూపం దాల్చనున్నాయని తెలిపారు. నిత్య శ్రామికుడిగా అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పనితీరుపై నియోజవర్గ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారని పాలూరి తెలిపారు.

# గిరిజన రైతు సంపదే లక్ష్యం!

## -సాగులో సాంకేతికత..గిరిజన రైతుకు స్థిర ఆదాయం!-సెంట్రల్ నోడల్ అధికారి అమిత్ సింగ్ల.







**చింతపల్లి, జనవరి 22 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ గిరిజన రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని సెంట్రల్ నోడల్ అధికారి అమిత్ సింగ్లా పిలుపునిచ్చారు. బుధవారం ఆయన అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలోని లంబసింగి, తాజంగి, రాజుపాకల ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి సాగు క్షేత్రాలు, అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. గిరిజన రైతులు సంప్రదాయ సాగు నుంచి ఆధునిక వ్యవసాయ విధానాల వైపు అడుగులు వేస్తుండటం అభినందనీయమని, ఈ ప్రయత్నాలకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో మరింత బలమివ్వాలని అధికారులను ఆదేశించారు. లంబసింగిలో సాగవుతున్న స్ట్రాబెర్రీ తోటలను సందర్శించిన అమిత్ సింగ్లా అక్కడ అమలవుతున్న సాగు విధానాలు, పెట్టుబడి వ్యయం, దిగుబడి, మార్కెటింగ్ అవకాశాలపై రైతులు, అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఆధునిక పద్ధతుల్లో సాగు చేస్తున్న జుకినీ, బ్రోకోలి వంటి విదేశీ కూరగాయలతో పాటు ఫ్లోరికల్చర్ పూల తోటలను పరిశీలించారు. ఈ తరహా విలువైన పంటలకు సరైన మార్కెట్ లింకేజ్, నిల్వ సదుపాయాలు కల్పిస్తే గిరిజన రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. తాజంగి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ రబీ సీజన్?లో నూతనంగా 700 ఎకరాల్లో చేపట్టిన వేరుశనగ సాగును ఆయన పరిశీలించారు. అక్కడ రైతులతో ముఖాముఖిగా మాట్లాడి సాగులో ఎదురవుతున్న సమస్యలు, నీటి వసతి, ఎరువులు, నాణ్యమైన విత్తనాల లభ్యతపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతులకు మినుము, వేరుశనగ విత్తనాలు, సైకిల్ వీడర్స్, వేప నూనెను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇవి సాగు ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం రాజుపాకల, లంబసింగి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ గ్రూప్?లను సందర్శించిన అమిత్ సింగ్లా అక్కడ ఏర్పాటు చేసిన సోలార్ డ్రైయర్, కోల్డ్ స్టోరేజ్ యూనిట్ల పనితీరును పరిశీలించారు. ఐటీడీఏ, ఉద్యానవన శాఖల సౌజన్యంతో సబ్సిడీపై ఏర్పాటు చేసిన చెక్కీలు, పచ్చళ్లు, చిప్స్ తయారీ కేంద్రాలను సందర్శించి గిరిజన రైతులు విలువ జోడించిన ఉత్పత్తుల వైపు అడుగులు వేయడం సంతోషకరమని అభినందించారు. గిరిజనులు ఉత్పత్తి చేస్తున్న వ్యవసాయ, అటవీ ఉత్పత్తులకు సరైన వేదిక, బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తే ఆదాయం గణనీయంగా పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రైతుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన అమిత్ సింగ్లా క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన తదితర శాఖల అధికారులు నిరంతరం రైతులకు అండగా నిలిచి వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈ పర్యటనలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశువర్ధక శాఖ అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్?తో పాటు జిల్లాకు చెందిన ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.







తెలుగురాష్ట్రం దినపత్రిక

ఉభయ గోదావరి

https://epaper.teluguraastram.com

అమలాపురం
జనవరి 22
గురువారం 2026




# వాడపల్లి వెంకన్న హుండీ ఆదాయం రూ.2 కోట్లు

## - 34 రోజులకు రికార్డు స్థాయిలో ఆదాయం







**ఆత్రేయపురం, జనవరి 21,( తెలుగు రాష్ట్రం )**

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానానికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం సమకూరింది. బుధవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో 34 రోజులకు రూ.2,05,51,004 ఆదాయం వచ్చిందని దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు వెల్లడించారు. ఉదయం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హుండీలను తెరిచి లెక్కింపు ప్రారంభించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రధాన హుండీలు, ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ విశ్వేశ్వరస్వామి వారి ఆలయ హుండీల నుంచి రూ.1,46,07,768, అన్న ప్రసాదం హుండీల నుంచి రూ.59.43,236 వెరసి రూ.2,05,51,004 ఆదాయం నగదు రూపంలో సమకూరింది. అలాగే 26 గ్రాముల బంగారం , 1.200 కేజీల వెండి, 14 విదేశాలకు చెందిన 87 కరెన్సీ నోట్లు కానుకలుగా వచ్చాయని తెలిపారు. పర్యవేక్షణాధికారులుగా ద్రాక్షారామ దేవస్థానం కార్యనిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ ఏ.వి.దుర్గా భవాని, దేవాదాయ శాఖ రాజమండ్రి తనిఖీదారు ఎస్.టి.పి.టి. శ్రీనివాస్, వెలిచేరు గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణాధికారి ఎం.సత్యనారాయణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పి.భవాని, సి.హెచ్.సత్యనారాయణ, టి.సాయి ప్రసాద్, ఎస్.సూర్యకుటుంబరావు, ఎం.త్రిమూర్తులు, వై.సుబ్బారావు, పి.వెంకన్న, వై.వేంకటేశ్వరరావు, అర్చకస్వాములు, వేదపండితులు, బ్యాంక్ అధికారులు, శ్రీవారి సేవకులు తదితరులు పాల్గొన్నారు.



# వాడపల్లి ఆలయ ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తే ఊరుకోం

## - అభివృద్ధిని చూసి ఓర్వలేకే జగ్గిరెడ్డి విమర్శలు- జగ్గిరెడ్డికి స్వామి బుద్ధి, జ్ఞానం ప్రసాదించాలి- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం, జనవరి 21, ( తెలుగు రాష్ట్రం )**



కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ, ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక, మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి రాజకీయ ఉనికి కోసం దేవాలయ ప్రతిష్ట దిగజారేలా లేనిపోని ఆరోపణలు చేయడం బాధాకరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఆత్రేయపురం వాడపల్లి ఆలయం వద్ద దేవస్థానం ఛైర్మన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగ్గిరెడ్డి విమర్శలపై తీవ్రంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి మూడు సార్లు ఎమ్మెల్యే గా పనిచేసిన వ్యక్తి ఇంగిత జ్ఞానం లేకుండా, ఆలయ ప్రతిష్ఠను పట్టించుకోకుండా వ్యవహరిస్తుంటే బాధేస్తుందన్నారు. అంతలా దిగజారి తాము మాట్లాడలేమన్నారు. మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి నోటికి వచ్చినట్లు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ఆయన ఆరోపణలన్నీ తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. జగ్గిరెడ్డికి బుద్ధి, జ్ఞానం ఇవ్వాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయ అభివృద్ధికి చేపట్టిన పనులను వివరించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక రూ.43 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే రః.4 కోట్ల అభివృద్ధి పనులను పూర్తిచేశామన్నారు. రూ.14 కోట్ల పనులు జరుగుతున్నాయని, మరో రూ.26 కోట్ల పనులు త్వరలో మొదలుపెట్టనున్నామని తెలిపారు. ఇప్పటికే నిధులు మంజూరై టెండర్లు పూర్తవడంతో సదరు పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. వైసిపి ఐదేళ్ల కాలంలో రూ.14 కోట్ల అభివృద్ధి పనులు జరిగితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ 17 నెలల కాలంలోనే సుమారు రూ.43 కోట్ల పనులను చేపట్టామన్నారు. ఈ విధంగా కోనసీమ తిరుమల వాడపల్లిని అభివృద్ధి చేస్తూ ఉంటే తట్టుకోలేకపోతున్నారని, మాజీ ఎమ్మెల్యే ఎందుకు ఇబ్బంది పడుతున్నారో అర్థం కావటం లేదన్నారు. వాడపల్లిలో రూములు లేవని విమర్శలు చేస్తున్న మీరు గత ఐదేళ్లలో రూములు కట్టకుండా గుడ్డి గుర్రం పళ్ళు తోమేరా అని జగ్గిరెడ్డిని ప్రశ్నించారు. ప్రస్తుతం 54 రూములు నిర్మాణంలో ఉన్నాయన్నారు. నాలుగు డార్మెటరీల నిర్మాణం చేపట్టామన్నారు. రూ.12కోట్లు మంజూరు అయ్యాయన్నారు. త్వరలోనే మంత్రి ఆనం చేతుల మీదుగా శంకుస్థాపన చేసి వాటి నిర్మాణం మొదలు పెడతామన్నారు. ఒక ఎమ్మెల్యే కానీ, మంత్రి కానీ, ఆఫీసర్ కానీ వస్తే కూర్చోవడానికి ఒక్క రూము కూడా నిర్మించకుండా గత వైసిపి ప్రభుత్వంలో ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. ఛైర్మన్ రూమును తన సొంత డబ్బులతో అందంగా తీర్చిదిద్ది దేవాలయానికి ఇవ్వాలని ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అనుకుంటే దాని మీద కూడా విమర్శలు చేయడం సరికాదన్నారు. వాడపల్లి దేవాలయం అభివృద్ధి చెందటం మీకు ఇష్టం లేదా అని ప్రశ్నించారు. గతంలో ఇక్కడ ఒక్క టాయిలెట్ నిర్మాణం కూడా చేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 140 టాయిలెట్స్ కట్టామని చెప్పారు. ప్రసాదాల నాణ్యత పెంచామన్నారు. నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామన్నారు. భక్తుల రద్దీ నియంత్రణలో ఉండేలా ద్వారాలు వెడల్పు చేసి అయిదారు గంటలు పట్టే దర్శనాన్ని భక్తులకు ఇబ్బంది లేకుండా చేసామన్నారు. పచ్చకామెర్లు వాడికి అంతా పచ్చగా కనపడినట్లుగా అవినీతితో నిండిపోయిన మీకు అందరు అవినీతిపరులుగా కనపడుతున్నారా అని ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే పూర్తిగా అవినీతిలో మునిగిపోయిన విషయం రాష్ట్రం అంతా తెలుసన్నారు. మీరు దోపిడీదారుడు అయితే అందరూ దోపిడీదారులు అవుతారా అన్నారు. హుండీ లెక్కింపుకు వచ్చిన వ్యక్తి రూ.52,000 దొంగతనం చేశారని తెలియగానే అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయించామన్నారు. అతడు 17 రోజులు జైల్లో గడిపాడని తెలిపారు. డూప్లికేట్ టికెట్లు తీసి మోసానికి పాల్పడిన ఉద్యోగిపై వెంటనే చర్య తీసుకున్నామన్నారు. తప్పు చేసిన వారిపై ఎఫ?ఆర్ ఫైల్ చేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో ఎవ్వరి మీదనైనా ఒక్క ఎఫ?ఆర్ అయినా ఫైల్ చేశారా అని ప్రశ్నించారు. వైసిపి హయాంలో ఎన్నో తప్పులు జరిగాయని, నలుగురు ఉద్యోగులు తప్పు చేస్తూ దొరికితే, నాలుగు నెలలు మానిపించి తిరిగి ఉద్యోగం లోకి తీసుకున్నారన్నారు. బొబ్బర్లంకకు చెందిన వ్యక్తి స్కామ్ చేస్తే అతనిపై కనీసం కేసు కూడా నమోదు చేయలేదని, ఎఫ?ఆర్ ఫైల్ చేయలేదని విమర్శించారు. ప్రతి వ్యవస్థలోనూ లోపాలు జరుగుతాయని,అయితే చక్కదిద్దాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్డీఏ కూటమినేతలు దోపిడీ చేస్తున్నారని, పునరావాస కేంద్రంగా వాడపల్లిని మార్చారని మాట్లాడడం సరికాదన్నారు. గత వైసిపి హయాంలో ఛైర్మన్ కుర్చీలో ఎవరు కూర్చుని ఇక్కడ అధారిటీ చేసేవారు అందరికీ తెలుసన్నారు.దేవస్థానంలో ఎవరైనా ఉద్యోగి తప్పు చేస్తే తప్పకుండా యాక్షన్ తీసుకుని సరిదిద్దుతామని, గత మీ ప్రభుత్వ హయాంలో కప్పి పుచ్చినట్లుగా చెయ్యమన్నారు. జరిగిన పొరపాట్లను భూతద్దంలో చూపటం, విమర్శించడం సరికాదన్నారు. దేవాలయం అభివృద్ధి చెందడం ఓర్చుకోలేకపోతున్నారా? లేక బండారు సత్యానందరావు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత దేవాలయాన్ని బాధ్యతగా తీసుకొని అభివృద్ధి చేయడం నచ్చటం లేదా? లేక ఉనికి కోసం ఆరోపణలు చేస్తున్నారా? అనేది ఆలోచించుకోవాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక వాడపల్లిలో ఆదాయం కోసం చూడడం లేదని, భక్తులకు సౌకర్యాలు కల్పన పైనే ఎక్కువ దృష్టి సారించామన్నారు.బండారు సత్యానందరావు మీద కోపం ఉంటే వ్యక్తిగతంగా తనపైనే చూపాలని, అంతేకానీ వాడపల్లి దేవాలయం అభివృద్ధిని మాత్రం అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి దేవాలయ అభివృద్ధిని లాగవద్దని హితవు పలికారు. ఏమైనా తప్పులు జరిగితే ఛైర్మన్, డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. వాళ్లు తప్పులు సరిదిద్దకపోతే అప్పుడు మాట్లాడాలన్నారు.మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి వాడపల్లిలో ఎక్కడైనా తప్పు జరిగినట్లు అనిపిస్తే నేరుగా రావాలని ఆఫీసులో కూర్చుని దానిపై ప్రశ్నిస్తే వారు తప్పకుండా సమాధానమిస్తారని తెలిపారు. అంతేకానీ వాడపల్లి దేవాలయాన్ని అప్రతిష్ట పాలు చేసేలాగా ప్రవర్తించవద్దన్నారు. ఆత్రేయపురం ఉత్సవానికి జాతీయస్థాయిలో పేరు వస్తే ఆ ఉత్సవం మీద కూడా విమర్శలు చేశారన్నారు. ప్రభుత్వం నుంచి ఏ విధమైన నిధులు రాకుండానే, టూరిజం నుంచి నిధులు విడుదల కాకుండానే దోపిడీ ఆరోపణలు చేయటం హాస్యాస్పదంగా లేదా అని ప్రశ్నించారు. స్పాన్సర్ల లిస్టును నేరుగా టీవీ స్క్రీన్ మీద, ఆహ్వాన పత్రిక మీద ప్రకటించామన్నారు. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ అనే కమిటీ ఏర్పాటయిందని, దానికి ఇన్కం టాక్స్ వెసులుబాటు కూడా అప్లై చేశారని, బ్యాంకు ఎకౌంటు కూడా ఉందని,బ్యాంక్ ఎకౌంట్ ద్వారానే లావాదేవీలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఆత్రేయపురం ఉత్సవంకు రిజిస్టర్ కమిటీ ఉందని అంతా క్లీన్ గా ఉందన్నారు. ఇది ఒక సంవత్సరంతో ముగించేసేది కాదన్నారు. మొన్న జరిగిన ఉత్సవం, సక్సెస్ కు ఇక్కడ ఒక ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కూడా ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు,ఐటీ మంత్రి నారా లోకేష్ ఈ ఉత్సవ నిర్వహణను అభినందించారని, ఇవన్నీ చూసి ఓర్చుకోలేక జగ్గిరెడ్డి అవినీతి ఆరోపణలు చేస్తున్నారన్నారు. కరోనా పేరిట ఆలమూరు షిరిడి సాయి ఆలయం వద్ద కూడా చందాలు వసూలు చేసిన ఘనత గత ప్రభుత్వంలో ఉందని, పంచాయతీల్లో బ్లీచింగ్ పేరు చెప్పి బిల్లులు తీసుకున్న ఘనత ఉందని, కరోనా పేరు చెప్పి ఎంత దోచేశారు ఆ భగవంతునికే తెలుసన్నారు. ఇకనైనా జగ్గిరెడ్డి తీరు మార్చుకుని హుందాగా వ్యవహరించాలని సూచించారు. ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు మాట్లాడుతూ రాజకీయం చేయడానికి వాడపల్లి దేవస్థానాన్ని వాడుకోవద్దని జగ్గారెడ్డికి హితవు పలికారు.?? దేవుడితో చెలగాటం ఆడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వ పాలనలో వాడపల్లి దేవస్థానం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ కవితా పోటీల్లో సుబ్బారావు ప్రతిభ

## - నియోజకవర్గానికి గర్వకారణం- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**కొత్తపేట జనవరి 21( తెలుగు రాష్ట్రం ) :**



అధ్యాపకుడు, పాత్రికేయుడు, నటుడు, గాయకుడిగా బహుముఖ ప్రతిభ కనబరుస్తూ, తాజాగా కవిగా కూడా రాణించిన డాక్టర్ వి.వి.వి.ఎస్. సుబ్బారావు నియోజకవర్గానికి గర్వకారణమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. 36 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఆన్లైన్ జాతీయ కవితా పోటీల్లో "పులితోలు కప్పుకున్నా" అనే జంతువు చిత్రంపై నిర్వహించిన కవితా పోటీల్లో పాల్గొన్న కొత్తపేటకు చెందిన డాక్టర్ సుబ్బారావు తన కవితా ప్రతిభతో టాప్--20 విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక అధినేత కళారత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్, సంస్థ జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరి భూషణం, జాతీయ కార్యవర్గ అధ్యక్షుడు నూక సంపత్ కుమార్, జాతీయ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల భాగ్యలక్ష్మి విజేత సుబ్బారావును అభినందిస్తూ మెమొంటోను పంపించారు.ఇదే సంస్థ గతంలో నిర్వహించిన "తెలుగు కీర్తి కిరీటం -- ఎన్టీఆర్" అంశంపై నిర్వహించిన జాతీయ కవితా పోటీల్లో సుబ్బారావు టాప్--10 విజేతగా నిలవగా, "అపూర్వ బాల్యం" అంశంపై మరోసారి టాప్--10 సాధించారు. అలాగే "దగ్గరవుతున్న దూరాలు" అంశంపై జరిగిన పోటీల్లో టాప్--20 స్థానం దక్కించుకున్నారు. మరో కవితా సంస్థ నిర్వహించిన జాతీయ కవితా పోటీల్లోనూ ఆయన టాప్--20 విజేతగా నిలిచారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో పాటు డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మైగాపుల పుష్పావతి గురవయ్య నాయుడు, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు తదితరులు కవి సుబ్బారావును అభినందించారు.

# ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ

## -టూటౌన్ క్రైం ఎస్ఐ బాధ్యతలు స్వీకరించిన చిరంజీవరావు

**( విశాఖపట్నం, ( తెలుగు రాష్ట్రం ) జనవరి 21 )**



ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని విశాఖ టూటౌన్ క్రైం ఎస్ఐ చింతలపూడి చిరంజీవరావు అన్నారు. బుధవారం ఉదయం టూటౌన్ క్రైం ఎస? గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు వరకు ఇక్కడ పనిచేసిన పి.డి.పి శంకర్ వన్ టౌన్ క్రైం కు బదిలీ కాగా, అక్కడ నుంచి చిరంజీవరావు ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ చిరంజీవరావును సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి, మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దొంగతనల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నట్టు గుర్తించినట్లయితే సమాచారం అందించాలన్నారు. విధి నిర్వహణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని, ప్రజలంతా సహకరించాలని ఎస్ఐ చిరంజీవరావు కోరారు.


# రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరి

**( అల్లూరి సీతారామరాజు జిల్లా,( తెలుగు రాష్ట్రం ) జనవరి 21 )**



వాహనదారులు, పాదాచారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా సహాయక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. సాయిరమేష్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం జిల్లాలోని పలు జంక్షన్ లలో రహదారి భద్రత నియమాల పై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాయిరమేష్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్? ధరించి వాహనం నడపాలని, ట్రిబుల్? రైడింగ్? చేయరాదని సూచించారు. మద్యం సేవించి, అతి వేగంగా వాహనాలు నడపవద్దన్నారు. నియమాలు ఉల్లంఘించే వాహనదారుల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సరైన ధ్రువపత్రాలు లేకపోతే వాహనాలు సీజ్? చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం భద్రతా మాసోత్సవాలను ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని, అందుకు నిబంధనలపై అవగాహన అవసరమన్నారు.

# రూ.9,44,341 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**జగ్గయ్యపేట, జనవరి 21 (తెలుగురాష్ట్రం విలేకరి):** మండలంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించారు. ఈ క్రమంలో మొత్తం రూ.9 లక్షల 44 వేల 341 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన 5 మంది చిల్లకల్లు గ్రామానికి చెందిన 6 మంది, ధర్మవరప్పాడు గ్రామానికి చెందిన 2 మంది, మొత్తం 13 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే వారి స్వగృహాలకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ పేదల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరఫున సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నాం. ప్రజల సమస్యలు నా సమస్యలే" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు మరియు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలకు పూర్వవైభవం తీసుకొస్తా -చైర్మన్ ఈశ్వరరాజు వర్మ



**కాకినాడ, జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** బుధవారం జరిగిన జిల్లా పరిషత్ మీటింగ్ కి హాజరైన గ్రంథాలయ సంస్థ చైర్మన్ గ్రంథాలయాలకు ఉన్న బకాయిలను ప్రస్తావించారు. అనంతరం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ బుధవారం జిల్లా గ్రంథాలయాన్ని పరిశీలించి పోటీ పరీక్షలకు గ్రంథాలయంలో చదువుతున్న విద్యార్థులను పలకరించి గ్రంథాలయంలో వాళ్ల పోటీ పరీక్షలకు కావలసిన మెటీరియల్ అంతా ఉందా లేదా లేకపోతే ఏమి కావాలని తెలుసుకొని త్వరలోనే అన్ని ఏర్పాట్లు చేస్తానని ఆయన విద్యార్థులకు తెలిపారు. జిల్లా గ్రంథాలయం ప్రాంగణమంతా పరిశీలించి అస్తవ్యస్తంగా ఉన్న గ్రంథాలయ ప్రాంగణాన్ని లోన ఉన్న సామాగ్రిని పరిశీలించి గ్రంథాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రంథాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పాజిటివ్ వైబ్రేషన్ వచ్చే విధంగా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు అలాగే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న అన్ని గ్రంథాలయాలను ఒక్కొక్కటిగా పరిశీలించి డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడతానని చైర్మన్ సాయిబాబా రాజు వర్మ అన్నారు. అలాగే గత 20 సంవత్సరాలుగా బకాయి ఉన్న రాజమండ్రి కార్పొరేషన్, కాకినాడ కార్పొరేషన్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లా, లకు సంబంధించిన బకాయిలను వసూలుచేసి వాటిని గ్రంథాలయాల అభివృద్ధికి ఉపయోగించి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులందరికీ తగిన మెటీరియల్ అందుబాటులో ఉంచి చదువుకునే సమయంలో వారికి కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేసి మోడీ నేతృత్వంలో, లోకేష్, పవన్ కళ్యాణ్, వారు చదువుకిచ్చే ప్రాంతాన్యత ఎలా ఉంటుందో చూపిస్తానని ఈ ప్రయత్నంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న కూటమి నాయకులు అందరూ తనకు సహకరించాలని అలాగే ప్రతిపక్ష నాయకులు కూడా లోటుపాట్లు ఏమన్నా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని సరిదిద్దుతానని తెలిపారు .తనపై ఉన్న నమ్మకంతో తమ నాయకుడు చంద్రబాబు నాయుడు తనకు అప్పచెప్పిన బాధ్యతను వారికి మచ్చ తేకుండా నిలబెడతానని కూటమి ప్రభుత్వానికి గ్రంథాలయాల ద్వారా మరింత పేరు తెచ్చే విధంగా కృషి చేస్తానని భూపతి రాజు ఈశ్వర్ రాజు వర్మ (సాయిబాబా రాజు) అన్నారు. చైర్మన్ వెంట జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పోలంకి నాగరాజు, డిప్యూటీ లైబ్రేరియన్ కే కిషోర్ ,సీనియర్ అసిస్టెంట్ యం శ్రావ్య, కార్యాలయ సిబ్బంది కలిసి కార్యాలయంలో ఉన్న ఇబ్బందులను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.

# విద్యుత్ఘాతానికి గురైన లారీ -తృటిలో తప్పిన ప్రమాదం



**ఏటపాక, జనవరి 21 (తెలుగురాష్ట్రం విలేఖరి):** మండల పరిధిలోని బండిరేవు గ్రామ సమీపంలో నబరంగాపూర్ (ఒడిశా) నుంచి జామాయలు కర్రలతో భద్రాచలం ఐటీసీ పేపర్ మిల్లుకు వెళ్తున్న లారీ ప్రమాదానికి గురైంది.లారీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా డ్రైవర్ క్యాబిన్?లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే డ్రైవర్?, క్లినర్ సురక్షితంగా వాహనం నుంచి కిందకు దిగారు. సకాలంలో ఎస్.అర్.సి రోడ్డు కాంట్రాక్టర్ వాటర్ ట్యాంకర్ సహాయంతో పోలీసులు స్పందించి మంటలను అదుపు చేయగలిగారు.అనంతరం కూనవరం నుండి అగ్నిమాపక అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తీసుకుని వచ్చారు.

# నగరంలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం



**రాజమహేంద్రవరం, జనవరి 21(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ఏనాటి నుంచో పరిష్కారం కాకుండా ఉన్న 29వ డివిజన్?లోని సమస్యలకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపిస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 29వ డివిజన్ రంభ వారి వీధిలో రూ. 23 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, సీసీ డ్రైనేజీ నిర్మాణం పనులకు, అలాగే లో ఓల్టేజీ సమస్య పరిష్కారం ఏర్పాటు చేయనున్న ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సదరు డివిజన్?లోని ఈ ప్రాంతంలో సమస్యలు పరిష్కరించాలని స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ప్రజల విన్నతి మేరకు రూ. 23 లక్షల 50 వేల రూపాయలతో 150 మీటర్ల సీసీ రోడ్డు, దానికి ఇటు-అటు 300 మీటర్ల డ్రైనేజీలు, మరియు 90 మీటర్ల మరో సీసీ రోడ్డు నిర్మించడం జరుగుతోందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ డివిజన్?లో గతంలో రూ. 30 లక్షలతో పనులు పూర్తి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం మరో రూ. 48 లక్షల పనులు మొదలుపెట్టామన్నారు. మొత్తంగా 80 లక్షల పనులు జరుగుతున్నాయన్నారు. ఇంకా రోడ్లు, డ్రైనేజ్ లకు రూ. 2 కోట్ల 13 లక్షలు అవసరమన్నారు. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుష్కరాల సమయానికి అన్నీ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. గత పాలకులు ఈ సమస్యలను వదిలేశారని... వారు రౌడీయిజం, డ్రగ్స్, ఫ్లెక్స్?లతో అల్లరి చేశారని మండిపడ్డారు. కూటమి వచ్చిన తరువాత ఇప్పటికే చాలా మంది వంకర్లను సరి చేయడం జరిగిందన్నారు. విద్యుత్ సమస్యలు కూడా పరిష్కరిస్తున్నామన్నారు. లో వోల్టేజ్ సమస్యకు 11 కేవీ లైన్, ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఒక ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేయడం జరిగిందని, మరొకటి రానున్న వేసవి కాలానికి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సమస్యలు పరిష్కరించి ఇబ్బంది పడకుండా చూస్తామన్నారు. కాగా గతంలో వైసీపీ ప్రభుత్వం ఇక్కడ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించేందుకు చేసిన మార్కింగ్ లో సీతారాముల విగ్రహాల మధ్యలో దారణంగా గీత గీశారన్నారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఇక్కడి ట్రాఫిక్?ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యామ్నాయ రోడ్డు (సమితా డిగ్రీ కాలేజ్ వద్ద) ఏర్పాటు చేస్తున్నామని, ప్రజల ఆలోచనలకు తగ్గట్టుగా వారి ఆమోదంతోనే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.


# జగన్మోహన్ రెడ్డిని కలిసిన నియోజకవర్గ ఇంచార్జ్ రఘురాం



**తాడేపల్లిగూడెం, జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** తాడేపల్లిలోని వైఎస?ర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస?ర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ వడ్డీ రఘురాం నాయుడు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసారు. తాడేపల్లిగూడెం నియోజవర్గ పరిస్థితులు, పార్టీ భవిష్యత్తు ప్రణాళికలు గురించి చర్చించుకున్నారు.

# బలుసులమ్మ అమ్మవారి జాతరలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్-జాతరకు మొదటి విరాళంగా రూ.5,55,555లను ఇచ్చిన ఎమ్మెల్యే కుటుంబం



**తాడేపల్లిగూడెం, జనవరి21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** తాడేపల్లిగూడెం గ్రామదేవత బలుసులమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.బలుసులమ్మ అమ్మవారి జాతర మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం 1వవార్డులోని గణేష్ నగర్ వినాయకుని గుడి దగ్గర నుంచి అమ్మవారి ఆహ్వాన పత్రికతో పాటు, పసుపు, కుంకుమ,గాజులు ప్రతి ఇంటికి ఎమ్మెల్యే శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. మార్చి 12 నుంచి ప్రారంభమయ్యే అమ్మవారి జాతర నిమిత్తం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కుటుంబం మొదటి విరాళంగా రూ.5,55,555 లను ప్రకటించి, ఆ నగదును ఆలయ చైర్మన్ శ్రీరంగం అంజి బాబు, కార్య నిర్వహణాధికారి బి.వి. చంద్రశేఖర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రజల ఇలవేల్పు బలుసులమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారన్నారు. వివాహాల సందర్భంలో అమ్మ వారికి పానకాలు సమర్పించటం తరతరాలుగా వస్తున్న ఆచారమని తెలిపారు. 2014లో తాను మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు అమ్మవారి జాతర ఎంతో ఘనంగా జరిపించామని, బాలుసులమ్మ అమ్మ వారి కృపతో మళ్ళీ ఇప్పుడు ఎమ్మెల్యేగా జాతర జరిపించే అవకాశం వచ్చిందన్నారు. జాతర నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి అపవాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దేవుడి సొమ్ము విషయంలో పవిత్రంగా ఉండాలని, వృధా చేయకుండా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సూచించారు. బలుసులమ్మ ఆలయ కమిటీ సభ్యులే కాకుండా తాడేపల్లిగూడెం పట్టణం, నియోజకవర్గంలోని వివిధ దేవాలయాల నిర్వాహకులను భాగస్వాములను చేయాలని చెప్పారు. బలుసులమ్మ ఆలయంలో శాశ్వత అన్నదాన పథకానికి రూపకల్పన చేయాలని కోరారు. బలుసులమ్మ జాతర తాడేపల్లిగూడెం ప్రజలకుఈ సంవత్సరంలో రెండో సంక్రాంతి కావాలని, నిర్వహణ కమిటీ ఆ దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో యువనేత బొలిశెట్టి రాజేష్, శ్రీరంగం అంజి, బివి చంద్రశేఖర్ సింహపురి జువెలరీ మహేష్, దాట్ల జగన్నాథరాజు, పట్నాల రాంపండు, నీలం సురేష్, చవాకుల రమణ, చాపల రమేష్, పాలూరి వెంకటేశ్వరరావు, పుల్లా బాబి, ఎన్ వి సత్యనారాయణ, దినేష్ యాదవ్, మద్దాల మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీపతి బాబుకు ఘనసన్మానం



**నాయుడుపేట, జనవరి 21(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీపతి బాబును పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఎస్సీ కమిషన్ సభ్యులుగా నియమితులైన శ్రీపతి బాబు విజయవాడలోని ఎస్సీ కమిషన్ కార్యాలయంలో బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు మాజీ మంత్రి డాక్టర్ పరస రత్నం, చిట్టమూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు, అన్నమేడు బూత్ కమిటీ కన్వీనర్ పిగిలాం చెంగయ్య, కోడివాక మోహన్ తదితరులు శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీపతి బాబు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# బాలా త్రిపుర సుందరి పీఠంలో వసంత పంచమి వేడుకలకు పూర్తయిన ఏర్పాట్లు



**తాడేపల్లిగూడెం, జనవరి21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంలో ఈ నెల 23న వసంత పంచమి వేడుకలు నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ పీఠం ప్రాంగణంలో కొలువైయున్న శ్రీ మేధా సరస్వతి అమ్మవారు రాష్ట్రవ్యాప్తంగా విశేష ఖ్యాతిని గడించిన విషయం భక్తులకు తెలిసిందే. సరస్వతీ అమ్మవారి జన్మదినోత్సవంగా చెప్పబడే వసంత పంచమి పర్వదినాన అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తే చిన్నారులకు విశేష ప్రజ్ఞాపాటవాలు లభిస్తాయని భక్తుల నమ్మకం. ఉత్తరాయన పుణ్యకాలంలో వచ్చే వసంత పంచమి పర్వదినం అంటే భక్తులు విశేషమైన దివ్యజ్ఞానయోగ దినంగా భావిస్తూ ఉంటారు. తమ చిన్నారులతో అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాస కార్యక్రమాలు సరస్వతీ మాతకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ పిల్లలకి విశేష జ్ఞాన, మేధ సమపార్జన కలగాలని కోరుకుంటూ ఉంటారు. అమ్మవారి అనుగ్రహంతో ఈ పీఠంలో అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించుకున్న వారు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వివిధ స్థానాల్లో ఉన్నతమైన ప్రతిభాపాటవాలు గణించడం విశేషంగా భక్తులు చెప్పుకుంటూ ఉంటారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం పెరుగుతూ వస్తున్న భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకొని శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం ప్రాంగణంలో కొలువై ఉన్న మేధా సరస్వతి అమ్మవారి ప్రాంగణంలో భక్తులు అక్షరాభ్యాస సరస్వతీ పూజా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు విశేష ఏర్పాట్లను చేశామని పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి బుధవారం తెలిపారు. ఏకకాలంలో 200 మంది కూర్చునే విధంగా ఏర్పాట్లను విస్తృతపరిచామని, పీఠానికి విచ్చేసిన భక్తులు ఎక్కువ సమయం నిరీక్షించకుండా సాధ్యమైనంత త్వరగా పూజ, అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించి పంపిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణతో పాటు అన్న సమారాధన కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. పీఠానికి చెందిన 200 మంది సేవా కార్యకర్తలు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలందిస్తారని తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి అక్షరాభ్యాస కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, భక్తుల తాకిడి ఉన్నంత వరకు నిరంతరాయంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఇప్పటికే పీఠప్రాంగణాన్ని విశేషంగా అలంకరిస్తున్నామని వివరించారు.

# విద్యార్థులకు ట్రాఫిక్, సైబర్ నేరాలపై అవగాహన




**కాకినాడ, జనవరి 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కాకినాడ బాలాజీ చెరువు సెంటర్?లోని పిఆర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ ఎస్డీపీఓ దేవరాజ్ మనీష్ పాటిల్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా రెడ్ లైట్ పడిన అనంతరం జీబ్రా లైన్ల వద్ద మాత్రమే రోడ్డును దాటాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మైనర్లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, వన్?వే ఉల్లంఘనలు, అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, చట్టపరమైన శిక్షలపై అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్ వినియోగిస్తూ వాహనాలు నడపడం, రోడ్డును దాటడం ప్రమాదకరమని హెచ్చరించారు. సైబర్ నేరాల విభాగంలో ఆన్?లైన్ మోసాలు, ఫేక్ లోన్లు, ఆన్?లైన్ జాబ్స్ మోసాలు, డిజిటల్ అరెస్టులపై వివరించి, అత్యవసర సేవలైన 112, 1930, 1972 నంబర్ల ఉపయోగాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్--1 ఇన్?స్పెక్టర్ ఎన్ రమేష్, ఎస్?ఐ బి శంకరరావు తదితర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగ్‌పూర్ టీ20లో టీమిండియా భారీ విజయం... సిరీస్ లో ముందంజ

**తొలి టీ20లో న్యూజిలాండ్?పై 48 పరుగులే తేడాతో భారత్ ఘన విజయం**

**తొలుత 7 వికెట్లకు 238 పరుగుల భారీ స్కోరు చేసిన టీమిండియా**

**ఛేజింగ్ లో 7 వికెట్లకు 190 పరుగులే చేసిన కివీస్**



నాగ్?పూర్?లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగిన తొలి టీ20 మ్యాచ్?లో భారత జట్టు 48 పరుగుల తేడాతో న్యూజిలాండ్?పై ఘన విజయం సాధించింది. 239 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్? చివరికి 20 ఓవర్లలో 7 వికెట్లకు 190 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. ఈ విజయంతో 5 మ్యాచ్?ల సిరీస్?లో టీమిండియా 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్?లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. సంజూ శాంసన్ (10), ఇషాన్ కిషన్ (8) స్వల్ప స్కోర్లకే ఔటయ్యారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన అభిషేక్ శర్మ, కేవలం 35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సర్లతో 84 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (32) అతనికి చక్కటి సహకారం అందించాడు. చివర్లో రింకూ సింగ్ 20 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 44 పరుగులు చేసి నాటౌట్?గా నిలవడంతో భారత జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 238 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. భారీ లక్ష్యఛేదనలో కివీస్ కు ఆదిలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. ఓపెనర్ డెవాన్ కాన్వే (0), రచిన్ రవీంద్ర (1) తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. అయితే, గ్లెన్ ఫిలిప్స్ 40 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 78 పరుగులు చేసి ఒంటరి పోరాటం చేశాడు. అతనికి మార్క్ చాప్?మన్ (39) జత కలిసినప్పటికీ, భారీ లక్ష్యం ముందు వారి పోరాటం సరిపోలేదు. భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో కివీస్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 190 పరుగులకే పరిమితమైంది. భారత బౌలర్లలో శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి చెరో రెండు వికెట్లు పడగొట్టగా, అర్ష్?దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ తలో వికెట్ తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

### ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో

# రెండో స్థానానికి పడిపోయిన కోహ్లీ...

- **ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకులు విడుదల**
- **అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్న న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్**
- **భారత్‌తో సిరీస్‌లో మిచెల్ అద్భుత ప్రదర్శన**
- **మూడు వన్డేల సిరీస్‌లో 352 పరుగులతో సత్తా చాటిన కివీస్ ఆల్ రౌండర్**
- **మిచెల్ ఖాతాలో 845 పాయింట్లు, కోహ్లీ ఖాతాలో 795 పాయింట్లు**



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్?లో తన అగ్రస్థానాన్ని కోల్పోయాడు. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ డారిల్ మిచెల్ అద్భుత ప్రదర్శనతో అతడిని వెనక్కి నెట్టి నెంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఈ మార్పు చోటుచేసుకుంది. ఇటీవల భారత్?తో ముగిసిన మూడు వన్డేల సిరీస్?లో డారిల్ మిచెల్ అసాధారణ ఫామ్?తో చెలరేగాడు. ఈ సిరీస్?లో ఏకంగా 352 పరుగులు సాధించాడు. ఇందులో రెండు శతకాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా నిర్ణయాత్మక మూడో వన్డేలో మిచెల్ 137 పరుగులతో రాణించి జట్టుకు చారిత్రక సిరీస్ విజయాన్ని అందించాడు. ఇదే మ్యాచ్?లో కోహ్లీ కూడా శతకం (124) బాదినప్పటికీ, మిచెల్ ఇన్నింగ్స్ ముందు అది సరిపోలేదు. సిరీస్ ఆసాంతం చూపిన ఈ నిలకడైన ప్రదర్శన అతడి ర్యాంకింగ్?ను అమాంతం పెంచింది. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, డారిల్ మిచెల్ 845 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, విరాట్ కోహ్లీ 795 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయాడు. వీరి తర్వాత ఆఫ్ఘనిస్థాన్?కు చెందిన ఇబ్రహీం జద్రాన్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. గతేడాది నవంబర్?లో కేవలం మూడు రోజులు మాత్రమే నెంబర్ 1 స్థానంలో ఉన్న మిచెల్, ఇప్పుడు మరోసారి ఆ ర్యాంకును దక్కించుకోవడం విశేషం.

# ఒకే ఫ్రేమ్‌లో భారత క్రికెట్ దిగ్గజాలు..!

**భారత క్రికెట్ చరిత్రలో 2000ల కాలం ఒక స్వర్ణయుగం. సౌరవ్ గంగూలీ సారథ్యంలో దూకుడు నేర్చుకున్న ఆనాటి యువ ఆటగాళ్లు ఇప్పుడు మళ్ళీ ఒకే చోట చేరారు. యువరాజ్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్, అజిత్ అగార్కర్, మహమ్మద్ కైఫ్, ఆశిష్ నెహ్రాలు కలిసి దిగిన ఒక సెల్ఫీ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ 'లెజెండరీ రీయూనియన్' చూసి అభిమానులు మురిసిపోతున్నారు.**



టీమ్ ఇండియా మాజీ స్టార్స్ యువరాజ్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్, అజిత్ అగార్కర్, మహమ్మద్ కైఫ్, ఆశిష్ నెహ్రా.. ఈ పేర్లు వింటేనే 2000ల నాటి క్రికెట్ మ్యాచ్‌లు కళ్లముందు కదలాడుతాయి. తాజాగా ఈ ఐదుగురు మిత్రులు ఒక ప్రైవేట్ కార్యక్రమంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు దిగిన సెల్ఫీని యువరాజ్ సింగ్ సోషల్ మీడియాలో పంచుకుంటూ.. "2000ల నాటి టీమ్ ఇండియా గ్యాంగ్ రీయూనియన్" అని క్యాప్షన్ ఇచ్చారు.

నైట్‌బ్రిడ్జ్ నుంచి లార్డ్స్ వరకు: ఈ ఐదుగురు ఆటగాళ్లు 2002 నాట్‌వెస్ట్ సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన వారు. ముఖ్యంగా యువరాజ్ -- కైఫ్ జోడి లార్డ్స్ మైదానంలో సృష్టించిన అద్భుతం ఇప్పటికీ ప్రతి క్రికెట్ ప్రేమికుడికి గుర్తుంటుంది. సెహ్వాగ్ విధ్వంసకర బ్యాటింగ్, నెహ్రా -- అగార్కర్ల పదునైన బౌలింగ్ అప్పట్లో ప్రత్యర్థులకు వణుకు పుట్టించేవి. చాలా ఏళ్ల తర్వాత వీరంతా ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో నెటిజన్లు "నైంటీస్ కిడ్స్ గోల్డెన్ మెమరీస్" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ముగ్గురు సెలెక్టర్లు.. ఒక కోచ్: ఈ ఫోటోలో ఉన్న ఆటగాళ్లలో చాలామంది ప్రస్తుతం భారత క్రికెట్‌లో కీలక బాధ్యతల్లో ఉన్నారు. అజిత్ అగార్కర్ ప్రస్తుతం టీమ్ ఇండియా చీఫ్ సెలెక్టర్‌గా వ్యవహరిస్తుండగా, ఆశిష్ నెహ్రా ఐపీఎల్‌లో కోచ్‌గా రాణిస్తున్నారు. మహమ్మద్ కైఫ్ విశ్లేషకుడిగా తన అభిప్రాయాలను పంచుకుంటున్నారు.

# భారత్‌లోనే బంగ్లాదేశ్ మ్యాచ్‌లు...

## బీసీబీ వినతిని తిరస్కరించిన ఐసీసీ




- **ప్రపంచకప్ మ్యాచ్?లను భారత్ నుంచి శ్రీలంకకు మార్చాలన్న బంగ్లాదేశ్ వినతి తిరస్కరణ**
- **భద్రతకు ఎలాంటి ముప్పు లేదని స్వతంత్ర నివేదికలు స్పష్టం చేశాయన్న ఐసీసీ**
- **ఐపీఎల్ వివాదానికి, ప్రపంచకప్?కు సంబంధం లేదని తేల్చిచెప్పిన అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్**
- **షెడ్యూల్ ప్రకారం కోల్?కతా, ముంబైలలోనే బంగ్లాదేశ్ మ్యాచ్?లు జరుగుతాయని వెల్లడి**
- **టోర్నీ నుంచి తప్పుకుంటే బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్?కు అవకాశం**

టీ20 ప్రపంచకప్?-2026కు సంబంధించి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) చేసిన విజ్ఞప్తిని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తిరస్కరించింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే బంగ్లాదేశ్ తమ మ్యాచ్?లను భారత్?లోనే ఆడాల్సి ఉంటుందని బుధవారం స్పష్టం చేసింది. ఈ మేరకు ఐసీసీ బోర్డు సభ్యుల మధ్య జరిగిన వీడియో కాన్ఫరెన్స్?లో తుది నిర్ణయం తీసుకున్నారు. భారత్?తో తమ క్రికెట్ సంబంధాలు దెబ్బతిన్నాయని, ఐపీఎల్ 2026 సీజన్?లో కోల్?కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) జట్టు నుంచి తమ ఆటగాడు ముస్తాఫిజుర్ రెహ్మాన్?ను తప్పించాలని బీసీసీఐ ఆదేశించడమే ఇందుకు కారణమని బంగ్లా బోర్డు ఆరోపించింది. ఈ నేపథ్యంలో తమ మ్యాచ్?లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని బీసీబీ కోరింది. అయితే, బీసీబీ వినతిని ఐసీసీ తోసిపుచ్చింది. భారత్?లోని టోర్నమెంట్ వేదికల వద్ద బంగ్లాదేశ్ ఆటగాళ్లకు, అధికారులకు లేదా అభిమానులకు ఎలాంటి భద్రతాపరమైన ముప్పు లేదని స్వతంత్ర సమీక్షలతో సహా అన్ని నివేదికలు స్పష్టం చేశాయని ఐసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఒక దేశీయ లీగ్?లో ఆటగాడికి సంబంధించిన వివాదానికి, ప్రపంచకప్ వంటి మెగా టోర్నమెంట్?కు ముడిపెట్టడం సరికాదని ఐసీసీ హితవు పలికింది. టోర్నమెంట్?కు అంతా సిద్ధమవుతున్న షెడ్యూల్?ను మార్చడం సాధ్యం కాదని, సరైన భద్రతా కారణం లేకుండా వేదికలను మారిస్తే భవిష్యత్తు ఐసీసీ ఈవెంట్ల నిష్పాక్షికతకు ప్రమాదం వాటిల్లుతుందని హెచ్చరించింది. షెడ్యూల్ ప్రకారం, బంగ్లాదేశ్ తన మ్యాచ్?లను కోల్?కతాలోని ఈడెన్ గార్డెన్స్?లో వెస్టిండీస్ (ఫిబ్రవరి 7), ఇటలీ (ఫిబ్రవరి 9), ఇంగ్లండ్? (ఫిబ్రవరి 14)తో ఆడనుంది. ఆ తర్వాత ముంబైలోని వాంఖడే స్టేడియంలో నేపాల్?తో (ఫిబ్రవరి 17) తలపడనుంది. ఒకవేళ ఈ మెగా ఈవెంట్ నుంచి బంగ్లాదేశ్ తప్పుకుంటే, వారి స్థానంలో టీ20 ర్యాంకింగ్స్?లో 14వ స్థానంలో ఉన్న స్కాట్లాండ్?కు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి.

# డబ్ల్యూపీఎల్‌లో చరిత్ర సృష్టించిన 16 ఏళ్ల సంచలనం

## భారీ రికార్డ్‌తో తొలి ప్లేయర్‌గా..

**డబ్ల్యూపీఎల్ 2026 ఉత్కంఠగా సాగుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్ చేరేందుకు సిద్ధమైంది. అయితే, గత రాత్రి జరిగిన మ్యాచ్‌లో ఓ అద్భుతం చోటు చేసుకుంది. ఢిల్లీ ప్లేయింగ్‌లో మిన్ను మణి స్థానంలో వచ్చిన 6 ఏళ్ల దియా యాదవ్ ఓ రికార్డ్ నెలకొల్పింది.**



16 ఏళ్ల దియా యాదవ్ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో చరిత్ర సృష్టించింది. ఆమె ఇప్పుడు ఫ్రాంచైజీలో అరంగేట్రం చేసిన అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. ఢిల్లీ ప్లేయింగ్ ఇలెవన్‌లో మిన్ను మణి స్థానంలో దియాను ఎంపిక చేసినట్లు జెమిమా ధృవీకరించింది. ముంబై, ఢిల్లీ మధ్య వడోదర మైదానంలో ఈ మ్యాచ్ జరిగింది. అక్కడ ఢిల్లీ టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకుంది. చివరికి, ఢిల్లీ 7 వికెట్ల తేడాతో గెలిచింది.

ఈ హర్యానా క్రికెటర్ గతంలో =జదీ, బెంగళూరు, ఖూ వారియర్స్‌తో ట్రయల్స్‌కు హాజరైంది. కానీ, ఢిల్లీ ఆమెను రూ. 10 లక్షలకు సంతకం చేయడంతో ఆమె ఫ్రాంచైజీ ప్రయాణం మలుపు తిరిగింది.

### 2023 సంవత్సరంలో వెలుగులోకి..

2023లో అండర్-15 వన్డే ట్రోఫీలో 96.33 సగటుతో 578 పరుగులు చేసి, మూడు సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ సాధించడం ద్వారా దియా తొలిసారిగా గుర్తింపు పొందింది.

### ప్రపంచ కప్ ఫైనల్ తో క్రికెట్ ఆడాలనే కోరిక..

2017 మహిళల ప్రపంచ కప్ ఫైనల్ చూసిన తర్వాత, దియా తనకంటూ ఒక పెద్ద వేదికపై పేరు సంపాదించాలని నిర్ణయించుకుంది. ఆమె తండ్రి రాకేష్ యాదవ్ కూడా క్రికెటర్. రాకేష్ ఢిల్లీ తరపున అండర్-19 క్రికెట్ ఆడాడు. రాకేష్ దియాను పూణేలోని ఒక అకాడమీలో చేర్పించాడు. అక్కడ ఆమె క్రికెట్ ప్రయాణం ప్రారంభమైంది.

### వైష్ణవి శర్మ కూడా అరంగేట్రం..

ముంబై ఇండియన్స్ జట్టులో ఎడమచేతి వాటం స్పిన్నర్ వైష్ణవి శర్మ అరంగేట్రం చేయడం గమనార్హం. గాయం కారణంగా టోర్నమెంట్ నుంచి తప్పుకున్న జి. కమలిని స్థానంలో ఆమె జట్టులోకి వచ్చింది. ఈ సీజన్ లో అంతగా ఆకట్టుకోలేదు. ఎందుకంటే ఆమె ముంబై తరపున ఐదు మ్యాచ్‌ల్లో కేవలం 75 పరుగులు మాత్రమే చేసింది. వైష్ణవి భారత అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ జట్టులో సభ్యురాలు. 20 ఏళ్ల ఈమె ఇటీవల శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో టీమ్ ఇండియా తరపున అరంగేట్రం చేసి అద్భుతంగా బౌలింగ్ చేసింది.

## ఏనుగును దత్తత తీసుకున్న తమిళ హీరో



తమిళ స్టార్ హీరో శివ కార్తికేయన్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. వండలూర్ జూ పార్క్?లోని ఓ ఏనుగును ఆయన దత్తత తీసుకున్నారు. ప్రకృతి అనే పేరు గల ఆ ఏనుగు సంరక్షణ బాధ్యతలను ఆరు నెలల పాటు శివ కార్తికేయన్ స్వయంగా పర్యవేక్షించనున్నారు. ఈ విషయాన్ని జూ పార్క్ అధికారులు అధికారికంగా ప్రకటించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. హీరో చేసిన ఈ మంచి పనికి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక శివ కార్తికేయన్ సినిమాల విషయానికి వస్తే, ఆయన నటించిన 'పరాశక్తి' చిత్రం పొంగల్ కానుకగా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సుధా కొంగర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఈ నెల 10న థియేటర్లలో విడుదలైంది. అయితే ఈ సినిమాను రాజకీయాలతో ముడిపెట్టడంతో కొంత వివాదానికి దారితీసింది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్?గా నటించింది.

## సెన్సార్‌బోర్డు తీరు మారాలి

### కమల్ హాసన్




కోలీవుడ్ నటుడు విజయ్ నటించిన 'జన నాయగణ్?' సినిమాకు సెన్సార్?బోర్డు నుంచి ధృవీకరణ పత్రం రాకపోవటంతో విడుదల వాయిదా పడింది. శుక్రవారమే రాజాసాబ్?తో పాటుగా ఈ సినిమా కూడా విడుదల కావాల్సి వుంది. ప్రముఖ నటుడు, రాజ్యసభ సభ్యులు కమల్‌హాసన్ ఒక ట్వీట్ చేశారు. కళకు, కళాకారులకు, రాజ్యాంగానికి మద్దతుగా అంటూ అధికారిక ప్రకటనను కమల్?హాసన్? విడుదల చేశారు. 'భారతదేశ రాజ్యాంగం మనందరికీ భావ ప్రకటనా స్వేచ్ఛను కల్పించింది. కానీ, దానిని నేడు కొందరు అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఇది ఒక్క సినిమాకు సంబంధించిన విషయం కాదు. కళాకారులకు మన రాజ్యాంగ ప్రజాస్వామ్యంలో ఇచ్చే స్థానం గురించి కూడా ప్రతిబింబిస్తుంది. సినిమా అనేది కేవలం ఒక వ్యక్తి కృషి మాత్రమే కాదు. ఇందులో రచయితలు, సాంకేతిక నిపుణులు, నటులు, చిన్న వ్యాపారులు కూడా భాగస్వామ్యంగా కలిసి నిర్మించే సమిష్టి శ్రమ. వీరి జీవనాధారం ఇందులో భాగమై ఉంటుంది. సమాజంలో ఇలాంటి అంశాల్లో స్పష్టత లేకపోతే సృజనాత్మకత కుంటు పడుతుంది. ఆపై ఆర్థిక కార్యకలాపాలు నిలిచిపోతాయి. సినిమా సర్టిఫికేషన్? ప్రక్రియను మరోసారి పునఃపరిశీలించాలి. ఒక సినిమాకు ఇవ్వాల్సిన అనుమతులకు నిర్దిష్ట సమయ పరిమితులు ఉండాలి. అందులో పారదర్శకంగా అధికారులు పనిచేయాలి. సినిమా నుంచి ఏదైనా సీన్?కు అభ్యంతరం ఉంటే అందుకు సంబంధించిన మార్పులను రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలి. సినిమా పరిశ్రమ మొత్తం ముందుకు రావాల్సిన సమయం వచ్చింది' అంటూ విజయ్ కు మద్ధతుగా కమల్ ట్వీట్ చేశారు.

## చిరంజీవి సినిమాలో కృతి శెట్టి

సినిమాల్లో ఒక హిట్ కొట్టడం కంటే ఆ హిట్‌ను కొనసాగిస్తూ అవకాశాలు దక్కించుకోవడమే అసలైన సవాల్. ఈ విషయాన్ని చాలా మంది హీరోహీరోయిన్ల కెరీర్ స్పష్టంగా చెబుతుంది. ఇప్పుడు అదే పరిస్థితిని ఎదుర్కొంటున్న హీరోయిన్ కృతిశెట్టి గురించి టాలీవుడ్?లో మళ్లీ చర్చ మొదలైంది.'ఉప్పెన' సినిమాతో ఒక్కసారిగా స్టార్?డమ్? తెచ్చుకున్న కృతి... ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసినా ఆశించిన స్థాయి విజయాలు మాత్రం దక్కలేదు. మంచి నటిగా గుర్తింపు ఉన్నప్పటికీ, కమర్షియల్‌గా పెద్ద హిట్ లేకపోవడంతో ఆమె కెరీర్ కొంత స్లో అయిందనే చెప్పాలి. అయితే ఇప్పుడు ఆమెకు మరోసారి భారీ అవకాశం దక్కినట్టు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవలే 'మన శంకర వరప్రసాద్? గారు' సినిమాతో బ్లాక్?బస్టర్? అందుకున్న మెగాస్టార్ చిరంజీవి... తన తదుపరి సినిమాకు సిద్ధమవుతున్నారు. దర్శకుడు బాబీతో చిరు మరోసారి కలిసి పనిచేయనున్నారు. ఈ సినిమా ఈ నెలలో లాంచ్? అయ్యే అవకాశముండగా, మార్చి నుంచి రెగ్యులర్ షఉటింగ్ మొదలవుతుందని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌లో కృతిశెట్టికి కీలక పాత్ర ఇచ్చినట్టు టాక్ వినిపిస్తోంది. అయితే చిరంజీవి సరసన హీరోయిన్‌గా కాదు, ఆయన కుమార్తె పాత్రలో కృతి కనిపించనుందనే సమాచారం వినిపిస్తోంది. కథ మొత్తం ఫాదర్--డాటర్? సెంటిమెంట్? చుట్టూ తిరుగుతుందని, బెంగాల్? బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ సాగుతుందని చెబుతున్నారు.ఇక ఈ సినిమాలో మలయాళ సూపర్?స్టార్ మోహన్?లాల్? ఓ ముఖ్యమైన పాత్రలో నటించనున్నారన్న ప్రచారం కూడా ఉంది. చిరంజీవికి జోడీగా ప్రియమణిని ఎంపిక చేసినట్టు, సంగీత దర్శకుడిగా ఏఆర్? రెహమాన్?ను తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్టు తెలుస్తోంది. అయితే, ఈ అంశాలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే... కృతిశెట్టికి ఇది కెరీర్?ను మళ్లీ ట్రాక్?లో పెట్టే మెగా ఛాన్స్? అవుతుందని చెప్పొచ్చు.



## 'పళ్ళి చట్టంబి' మోషన్ పోస్టర్ విడుదల



టొవినో థామస్ నటించిన 'పళ్ళి చట్టంబి' మోస్టర్ పోస్టర్‌ను తాజాగా చిత్రబృందం విడుదలచేసింది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 9న వివిధ భాషల్లో విడుదల కాబోతోంది. వరల్డ్ వైడ్ ఫిలిమ్స్, సి క్యూబ్ బ్రోస్? ఎంటర్? టైన్? మెంట్స్? బ్యానర్? పై నౌఫల్?, బ్రిజీష్?, చాణుక్య చైతన్య చరణ్? ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కయదు లోహర్? హీరోయిన్?గా నటిస్తున్న ఈ సినిమాని డిజో జోస్? ఆంటోనీ డైరెక్ట్? చేస్తున్నారు. 1950, 60 నాటి నేపథ్యంలో పీరియాడికల్? మూవీగా ఈ చిత్రం రూపొందుతోంది. గతంలో ఎప్పుడూ చూడని విధంగా టొవినో థామస్? ఈ చిత్రంలో కనిపిస్తారని మేకర్స్? చెబుతున్నారు. అన్ని భాషల్లోనూ దీని టైటిల్?ను 'పళ్ళి చట్టంబి' అనే పెట్టారు. ఇందులో విజయ రాఘవన్?, సుధీర్? కరమన, బాబురాజ్?, వినోద్? కేదమంగళం, ప్రశాంత్? అలెగ్జాండర్? తదితరులు ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.



## వారితో నిర్మించేందుకు ముందుకు రాయ్

గతేడాది విడుదలైన 'కొత్తలోక : చాప్టర్?1' చిత్రం చిన్న సినిమాగా విడుదలై హిట్? సినిమాగా నిలిచింది. దీనిపై తాజాగా మాళవిక మోహనన్? ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇలాంటి సినిమాలను హీరోలతో చేయడానికి మాత్రమే నిర్మాతలు ఆసక్తి ప్రదర్శిస్తారని అన్నారు. 'మహిళా ప్రాధాన్యమున్న చిత్రాలకు కలెక్షన్లు రావని చాలా మంది నిర్మాతలు భావిస్తారు. అందుకే హీరోయిన్?లు లీడ్?రోల్? చేసే వాటిని అధిక బడ్జెట్?తో తీసేందుకు ముందుకు రాయ్. మహిళా ప్రాధాన్యత ఉన్న చిత్రాలకు పెట్టుబడి పెట్టేందుకు ఎవరూ ఆసక్తి చూపరు. అందుకే అవి తక్కువగా వస్తుంటాయి. వీటికి 'కొత్తలోక' సమాధానం చెప్పింది. యువ నటి ప్రధానపాత్రలో చేసిన ఆ చిత్రం రికార్డులు సృష్టించింది. కల్యాణి ప్రియదర్శన్? ఆ పాత్రకు న్యాయం చేస్తుందని దర్శకనిర్మాతలు నమ్మారు కాబట్టే ఆ చిత్రం అంతటి విజయాన్ని సొంతం చేసుకుంది' అని మాళవిక అన్నారు.

## అరుదైన ఘనత




నరేష్? అగస్త్య, సంజనా సారథి హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం 'మరొక్కసారి'. ఈ మూవీకి నితిన్? లింగుట్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను సీకే ఫిల్మ్? మేకర్స్? బ్యానర్?పై బి. చంద్రకాంత్? రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షఉటింగ్? శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమా అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఈ సినిమా షఉటింగ్? టిబెట్? సరిహద్దు సమీపంలోని ప్రపంచంలోనే ఎత్తైన ప్రాంతంలో జరుగుతోంది. గురుడోంగ్మార్? సరస్సు వద్ద షఉటింగ్? జరుపుకున్న తొలి భారతీయ సినిమాగా ఈ చిత్రం ఘనత సాధించింది. సముద్ర మట్టానికి సుమారు 5,430 మీటర్లు (17,800 అడుగులు) ఎత్తులో ఉన్న గురుడోంగ్మార్? ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో ఉన్న సరస్సులలో ఒకటి. చాలా తక్కువ ఆక్సిజన్? స్థాయిలు, తీవ్రమైన చలి, పరిమిత షఉటింగ్? సమయాల్లో అనుకోని వాతావరణ మార్పులు వంటి కఠిన పరిస్థితుల మధ్య షఉటింగ్?ను కంప్లీట్? చేసే సమయంలో నటీనటులు, సాంకేతిక బృందం ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నారు. ఈ మూవీని దక్షిణాది అన్ని భాషల్లోనూ రిలీజ్? చేయటానికి మేకర్స్? సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్? ప్రొడక్షన్? కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్? డేట్?ను ప్రకటించనున్నారు. ఈ చిత్రంలో బ్రహ్మాజీ, సుదర్శన్?, వెంకట్?, వెంకట్? కాకమాను, దివ్యవాణి కీలక పాత్రల్లో నటించారు.

## టాలీవుడ్ గాయనిగా చిరు మేనకోడలు ఎంట్రీ...

### మురిసిపోయిన మెగాస్టార్ చిరంజీవి


మెగా ఫ్యామిలీ నుంచి మరో కొత్త ప్రతిభ వెండితెరకు పరిచయమైంది. మెగాస్టార్ చిరంజీవి సోదరి డాక్టర్ మాధవి రావు కుమార్తె నైరా, గాయనిగా సినీ రంగ ప్రవేశం చేసింది. ఇటీవల విడుదలై ఘనవిజయం సాధించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రంలో 'ఫ్లైయింగ్ హై' అనే పాటను నైరా ఆలపించింది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించడంతో పాటు, పూర్తి వీడియో సాంగ్?ను కూడా విడుదల చేసింది. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి తన మేనకోడలిని అభినందిస్తూ సోషల్ మీడియాలో భావోద్వేగంగా స్పందించారు. " 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలోని 'ఫ్లైయింగ్ హై' పాటను నా చిన్న మేనకోడలు నైరా పాడటం చూసి నా మనసు వర్ణించలేని ఆనందంతో నిండిపోయింది. ఇది నీకు ఆరంభం మాత్రమే. నీ ప్రయాణం ఎప్పుడూ ఉత్సాహంగా, సంతోషంగా, అంతులేని అవకాశాలతో నిండి ఉండాలి. ఎప్పుడూ ఇలాగే ప్రకాశిస్తూ, ఎత్తుకు ఎదగాలి" అని చిరంజీవి ఆశీర్వదించారు. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన అనిల్ రావిపూడి, నిర్మాతగా వ్యవహరించిన చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల కూడా నైరాను అభినందనలతో ముంచెత్తారు. నైరా గాత్రంలో మంచి స్పష్టత ఉందని, ఆమెకు గొప్ప భవిష్యత్తు ఉందని ప్రశంసించారు. ప్రస్తుతం నైరా సింగపూర్?లోని లసలా కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్?లో పాప్ మ్యూజిక్ విద్యనభ్యసిస్తున్నారు. తన మామయ్య సినిమాతో గాయనిగా పరిచయం కావడం పట్ల నైరా ఆనందం వ్యక్తం చేశారు.



### 'ఓం శాంతి శాంతి శాంతిః'

## మూవీ విడుదల వాయిదా

తరుణ్ భాస్కర్ (ఖతీబఅ దీష్ఠుంఎ్ఖతీ), ఈషా రెబ్బా ప్రధాన పాత్రల్లో నటించిన 'ఓం శాంతి శాంతి శాంతిః' సినిమా విడుదల తేదీ ఈనెల 23 నుండి 30కి వాయిదా పడింది. మలయాళ సూపర్ హిట్ చిత్రం 'జయ జయ జయ జయ హే'కు అధికారిక రీమేక్?గా వస్తున్న ఈ చిత్రం, గోదావరి జిల్లాల నేపథ్యంలో భార్యాభర్తల మధ్య జరిగే వినోదాత్మక గొడవలు, భావోద్వేగాల చుట్టూ తిరుగుతుంది. ఏఆర్ సజీవ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో బ్రహ్మాజీ, రోహిణి కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన టీజర్?కు మంచి స్పందన లభించింది.




TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339